RNI No :TELTEL2022/83073

# వేద న్యూస్

దినపత్రిక

వరంగల్ | శుక్రవారం | పేజీలు : 4
సంపుటి : 3, సంచిక : 99 | మార్చి 7, 2025 | వెల : రూ.3-00

www.vedhanews.in

**విలేకరులు కావలెను**

ప్రజా సమస్యల పరిష్కారమే మా ఎజెండా..ఇంత కాలం మేము ప్రచురించిన కథనాలే అందుకు ఉదాహరణ..
నిజమైన, నిఖార్సైన జర్నలిజానికి వేదికగా నిలుస్తున్న 'వేద న్యూస్' తెలుగు దినపత్రికలో నిజాలు రాసి నిఖార్సైన జర్నలిస్టుగా రాణించాలనుకునే వారికి ఇదే మా ఆహ్వానం..

9701923260, 9701920379



## ఎమ్మెల్సీ రేసులో రాములమ్మ

- ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీపై విజయశాంతి ఆశలు
- మహిళా కోటాలో అవకాశమివ్వాలనే ప్రతిపాదన!
- సీటు కోసం ఢిల్లీలో బడా బడా నేతలతో మంతనాలు..!

**వేద న్యూస్, హైదరాబాద్ :**

తెలంగాణ శాసనమండలిలో ఎమ్మెల్యే కోటాలో జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ నుంచి ఆశావాహుల తాకిడి ఎక్కువైంది. ఇప్పటికే ఆ పార్టీ సీనియర్ నాయకులైన మాజీ ఎంపీ మధు యాష్కీ గౌడ్ బీసీ కుల సామాజిక కోణంలో ఎమ్మెల్సీ సీటును ఆశిస్తున్నాడు.. మరోవైపు ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ తూర్పు జయప్రకాశ్‌రెడ్డి (జగ్గారెడ్డి)సైతం తనదైన శైలీలో ప్రయత్నాలు మమ్మురం చేస్తున్నారు. తాజాగా గత సార్వత్రిక ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ ఎంపీ మహిళా నాయకురాలు విజయశాంతి సైతం మహిళా కోటాలో ఎమ్మెల్సీ కోసం తనవంతు ప్రయత్నాలు చేస్తున్నారు. మండలిలో కాంగ్రెస్ తరఫున పోరాడే గొంతుకగా .. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను కౌంటర్ చేయడంలో విజయశాంతి వాయిస్ ఇవ్వగలదనే అభిప్రాయాలు రాములమ్మ వర్గీయులు వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గేతో రాములమ్మ భేటీ అయినట్టు విశ్వసనీయ సమాచారం. పార్టీ కోసం తాను చేసిన త్యాగాలను గుర్తించి ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీగా అవకాశమివ్వాలని కోరినట్లు తెలుస్తోంది.

■ అభినందన



## సీఎంని కలిసిన టీచర్స్ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి

**వేద న్యూస్, హైదరాబాద్ :**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని జూబ్లీహిల్స్ నివాసంలో వరంగల్-ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయ నియోజకవర్గం నుంచి శాసనమండలికి ఎన్నికైన పింగిలి శ్రీపాల్ రెడ్డి గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న ప్రజా ప్రభుత్వానికి సహకరిస్తామని ఈ సందర్భంగా ఆయన ముఖ్యమంత్రికి తెలిపారు. ఈ ఎన్నికలో విజయం సాధించిన శ్రీపాల్ రెడ్డికి ఈ సందర్భంగా ముఖ్యమంత్రి అభినందనలు తెలియజేశారు.

## కూలీలతో వెళ్తున్న ట్రాలీ ఆటో బోల్తా

### 36 మందికి గాయాలు..ఒక్కరు మృతి

**వేద న్యూస్, వరంగల్ జిల్లా :**







వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం కోనాపురం శివారులో కూలీలతో వెళ్తున్న ట్రాలీ ఆటో బోల్తాపడి ఒకరు మృతి మృతి చెందారు. ఈ ప్రమాదంలో ఐదుగురి పరిస్థితి విషమం కాగా, 36 మందికి గాయాలు అయ్యాయి. గాయపడ్డ వారిని నర్సంపేట జనరల్ ఆస్పత్రికి తరలించారు. పూర్తి వివరాల్లోకెళితే వీరంత ఉప్పరపల్లి శివారు జీడిగట్టు తండాకు చెందిన వ్యవసాయ కూలీలు. ఉదయం 7 గంటల ప్రాంతంలో తండా నుండి నర్సంపేట మండలం ఇటుకాలపల్లి గ్రామంలో మిర్చి ఏరేందుకు ట్రాలీ ఆటోలో బయలుదేరారు. కోనాపురం శివారులో అతివేగంతో బోల్తా పడడంతో కూలీలంతా చెల్లాచెదురుగా పడిపోయారు. వీరిని స్థానికుల సహాయంతో 108 వాహనంలో నర్సంపేట జనరల్ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే తండాకు చెంది భుక్య సూక్యనే అనే వృద్ధుడు మృతి చెందాడు.కాగా ట్రాలీ ఆటో బోల్తా ఘటనలో తీవ్రంగా గాయపడిన వారికి ప్రాథమిక చికిత్స అందిస్తున్నట్లు అక్కడ డాక్టర్లు తెలిపారు. మిగతా 36 మందిలో 33 మందికి ఎముకలు విరిగాయి. వీరిందరికి ప్రాథమికంగా కట్లు కట్టి మెరుగైన వైద్యం కోసం తీవ్రంగా గాయపడ్డ ఐదుగురితో పాటు, 31 మందిని ఎంజీఎంకు తరలించారు. ఐదుగురిని మాత్రం అక్కడే ఉంచి చికిత్స అందిస్తున్నామని వైద్యులు తెలిపారు. ఆసుపత్రిలో సిటీస్కాన్, ఆపరేషన్ థియేటర్స్ లేకపోవడం వల్లే వారందరినీ ఎంజీఎంకి పంపించడం జరిగిందన్నారు. ప్రస్తుతం వారు ఎంజీఎం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.

■ ప్రారంభం



## 'ప్రగతి సింగారం'కు కొత్త బ్రేకర్

**వేద న్యూస్, శాయంపేట:**

శాయంపేట మండలంలోని ప్రగతి సింగారంలో 33/11కేవీ సబ్ స్టేషన్ లో 11కేవీ ఫీడర్ కాట్రపల్లి మరీయు ప్రగతి సింగారం ఫీడర్లు సపరేట్ చేశారు. ఎండాకాలం యాక్షన్ ప్లాన్ లో భాగంగా హన్మకొండ రూరల్ డీఈ బి.సౌమ్య నాయక్ 11కేవీ ప్రగతి సింగారం గ్రామానికి కొత్త బ్రేకర్ చార్జ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పరకాల ఏడీ జె. దెవేందర్ నాయక్, శాయంపేట ఏఈ చందులాల్, సిబ్బంది పాల్గొన్నారు.



## రాజీ మార్గమే రాజ మార్గం

**వేద న్యూస్, శాయంపేట :**

జాతీయ లోక్ అదాలత్ లో కక్షిదారులు రాజీ మార్గంలో ఉచితంగా కేసులను పరిష్కరించుకోవాలని పరకాల రూరల్ సీఐ పి.రంజిత్ రావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నేడు జాతీయ మెగా లోక్ అదాలత్ లో రాజీ పడ దగిన కేసులలో పరకాల కోర్టులో క్రిమినల్ కేసులు, సివిల్ తగాదా కేసులు, ఆస్తి విభజన కేసులు, కుటుంబపరమైన నిర్వాహణ కేసులు, వైవాహిక జీవితానికి సంబంధించిన కేసులు, బ్యాంకు రికవరీ, విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్ కేసులో, రోడ్డు ప్రమాధాల కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్, పెట్టి కేసులు, ఇతర రాజీ పడ్డ దగిన కేసుల్లో కక్షిదారులు రాజీ పడాలని సీఐ సూచించారు. రాజీ మార్గం రాజ మార్గమని చిన్న చిన్న కేసులతో కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని, డబ్బులను వృధా చేసుకోవద్దని, అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ప్రజల్లో ధైర్యాన్ని కలిగించాలి

### సీపీ అంబర్ కిషోర్ ఝా

**వేద న్యూస్, వరంగల్ క్రైమ్ :**




పోలీసులు వున్నారు మనకు సాయం చేస్తారనే ధైర్యాన్ని ప్రజలకు కలిగించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పోలీస్ సిబ్బందికి సూచించారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో పెట్రొకార్, ఇంటర్ సెప్టార్‌కార్, హైవే పెట్రోలింగ్ విధులు పోలీస్ సిబ్బందితో వరంగల్ పోలీస్ కమిషనర్ గురువారం పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో సమావేశాన్ని ఏర్పాటు చేసారు. ఈ సమావేశంలో ముందుగా సిబ్బంది ఏ విధమైన విధులు నిర్వహిస్తున్నారని అడిగితెలుసుకున్నారు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ఫిర్యాదు వచ్చిన వెంటనే సిబ్బంది స్పందించి ఫిర్యాదు వద్దకు చేరుకోని వారి సమస్యను అడిగి తెలుసుకొని పరిస్కారించడం లేదా పోలీసు స్టేషన్ అధికారి దృష్టికి తీసుకవెళ్ళడం చేయాలని అన్నారు. ప్రధానంగా పెట్రొలింగ్ నిర్వహించే సిబ్బంది విజుబుల్ పోలీసింగ్‌లో భాగంగా నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించాలని, ముఖ్యంగా రద్దీ ప్రాంతాల్లో పెట్రోలింగ్ అధికంగా చేయాలని, నేరం జరిగిన తరువాత పోలీసులు వెళ్ళేదాని కన్నా నేరం జరగకుండా చేయడం మంచిదని, ఇది దృష్టిలో పెట్టుకొని పెట్రోలింగ్ విధులు నిర్వహించాలని, అలాగే రాత్రి సమయాల్లో ప్రజలు మనపై వున్న నమ్మకానికి తగ్గట్లుగా పెట్రొలింగ్ చేసి చోరీలను నియంత్రించాలని, పెట్రో సిబ్బంది పెట్రోలింగ్ మాత్రమే కాకుండా ఎద్కైనా ట్రాఫిక్ సమస్య వచ్చినప్పుడు కూడా వేంటనే స్పందించి ట్రాఫిక్ క్రమబద్ధీకరించాలన్నారు.

ఫిర్యాదుదారుల పట్ల మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ తెలంగాణ పోలీస్ శాఖ కీర్తి ప్రతిష్టలు పెంచాలని పోలీస్ కమిషనర్ సూచించారు. ఈ సమావేశంలో అదనపు డిసిపి రవి, పోలీస్ కంట్రోల్ రూం ఇన్స్‌స్పెక్టర్ విశ్వేశ్వర్, ఐటీకోర్ ఇన్స్‌స్పెక్టర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

■ ఆదేశం



## గార్డెన్ పునరుద్ధరణ పనులు త్వరితగతిన పూర్తి చేయండి

**వేద న్యూస్, వరంగల్ టౌన్ :**

కూడా ఆధ్వర్యంలో కొనసాగుతున్న కాకతీయ మ్యూజికల్ గార్డెన్ పునరుద్ధరణ పనులను త్వరితంగా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కూడా వైస్ చైర్మన్, బల్దియా డాక్టర్ అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. గురువారం వరంగల్ నగరంలోని కాకతీయ మ్యూజికల్ గార్డెన్ అభివృద్ధి పనుల పురోగతిని అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో కమిషనర్ పరిశీలించారు. కొనసాగుతున్న ఫౌంటెన్ పనులను పరిశీలించి సమర్థ నిర్వహణకు పలు సూచనలు చేసి త్వరితంగా గ్రీనరీ ఏర్పాటు చేయాలన్నారు. ఈ సందర్భంగా భద్రకాళి చెరువులో తీస్తున్న పూడికతీతను పరిశీలించి కుడా ఆధ్వర్యంలో మూడు లక్షల క్యూబిక్ మీటర్ల పూడికతీత లక్ష్యం కాగా ఇప్పటివరకు 50 వేల క్యూబిక్ మీటర్లు డిసిల్టేషన్ చేయడం జరిగిందని, వేగవంతంగా లక్ష్యాన్ని సాధించాలని అధికారులకు సూచించారు. అనంతరం ఖిలా వరంగల్ లోని ఏకాశిల పార్కును కమిషనర్ సందర్శించి నగర ప్రజల సౌకర్యార్థం పార్కును మరింత అభివృద్ధి చేసి సౌకర్యాలు కల్పించుటకు గాను టాయిలెట్లు, కిచెన్, డైనింగ్ హాల్, ఓపెన్ థియేటర్, కాటేజీలతో పాటు చెరువు చుట్టూ బండ్‌ను అభివృద్ధి చేయుటకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను కోరారు. కమిషనర్ వెంట కుడా ప్రాజెక్టు అధికారి అజిత్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ భీమ్రావు తదితరులు ఉన్నారు.

# మల్కపేట రిజర్వాయర్, పంప్ హౌస్, కంట్రోల్ రూం తనిఖీ

**- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

వేములవాడ : మిడ్ మానేర్ నుంచి మల్కపేట రిజర్వాయర్ లోకి నీటి విడుదలకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా వెల్లడించారు. కోనరావుపేట మండలంలోని మల్కపేట రిజర్వాయర్, గేట్స్, అండర్ టన్నెల్, పంప్ హౌస్, మోటార్లు, కంట్రోల్ రూం, విద్యుత్ సరఫరా వ్యవస్థలను కలెక్టర్ మంగళవారం తనిఖీ చేశారు. మల్కపేట రిజర్వాయర్ లో ప్రస్తుతం నీటి నిల్వ ఎంత ఉంది అని జిల్లా నీటి పారుదల శాఖ అధికారి అమరేందర్ రెడ్డి ని ఆరా తీయగా, మంగళవారం 0.75 టీ ఎం సీ ల నీరు ఉందని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు బోయినపల్లి మండలంలోని మిడ్ మానేర్ నుంచి ఈ రోజు 0.5 టీఎంసీల నీటి విడుదలకు అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. ఈ నీరు మల్కపేట రిజర్వాయర్ కు చేరుకోగానే.. దీని పరిధిలోని ఎల్లారెడ్డిపేట మండలంలోని మైసమ్మ చెరువు, సింగసముద్రం చెరువుకు నీటిని తరలిస్తామని వివరించారు. ప్రాజెక్ట్ పరిధిలో పంటలు వేసిన రైతులు సాగు నీరు విషయమై ఎలాంటి ఆందోళన చెందవద్దని సూచించారు. ప్రాజెక్ట్ లో నీటి నిలువలు ఉన్నాయని తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. నీటి పారుదల శాఖ అధికారులు సైతం నిత్యం అందుబాటులో ఉంటూ అప్రమత్తంగా ఉంటున్నారని కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ వెంట ఈఈ కిషోర్, డీఈఈలు సత్యనారాయణ, శ్రీనివాస్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## సహాయక చర్యలకు అడుగడుగునా ఆటంకాలు

మహబూబ్‌నగర్ : ఉబికివస్తున్న ఊట నీరు.. 5–10 మీటర్ల వరకు పేరుకుపోయిన బురద మట్టి.. టీబీఎం యంత్రాన్ని కట్ చేశాక, బయటకు తీసుకువచ్చే ఏర్పాట్లు లేకపోవడం.. బురదను బయటకు తరలించే కన్వేయర్ బెల్ట్ కు మరమ్మతులు.. వెరసి నాగర్‌కర్నూల్ జిల్లాలోని ఎస్‌ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదస్థలిలో సహాయకచర్యలకు అడుగడుగునా ఆటంకాలేర్పడుతున్నాయి. ప్రమాదం జరిగి 10 రోజులు అవుతున్నా.. గల్లంతైన 8 మంది జాడ తెలియడం లేదు. ఉపగ్రహ సెన్సర్‌తో ఐదు చోట్ల బురదలో మెత్తటి అవశేషాల జాడను గుర్తించినా.. అక్కడ తవ్వకాలు కొనసాగుతూనే ఉన్నాయి. టీబీఎంను పూర్తిగా కట్‌చేసి, శకలాలను తొలగిస్తేనే.. టన్నెల్ చివరకు చేరుకునే అవకాశాలున్నట్లు అధికారులు చెబుతున్నారు. మరోవైపు బురద తొలగింపును వేగవంతం చేసేందుకు కన్వేయర్ బెల్ట్ మరమ్మతులకు 8మంది సింగరేణి ఇంజనీర్లు, ఫిట్టర్లు అహరహం శ్రమిస్తున్నారు. యంత్రాల సాయంతో టన్నెల్‌లోని నీటిని తోడే ప్రయత్నాలను వేగవంతం చేయగా.. మరో ఎక్స్‌కవేటర్‌ను లోనికి పంపేందుకు యత్నిస్తున్నట్లు అధికారులు వివరించారు.

## వైస్ ప్రిన్సిపల్ వేధింపులతో విద్యార్థిని ఆత్మహత్యాయత్నం

వికారాబాద్ : వైస్ ప్రిన్సిపల్ వేధింపుల కారణంగా రెసిడెన్షియల్ పాఠశాలలో 5వ తరగతి చదువుతున్న విద్యార్థిని ఆత్మహత్యాయత్నం చేసింది. ఈ ఘటన వికారాబాద్ జిల్లా కేంద్రంలోని కొత్తగడి రెసిడెన్షియల్ పాఠశాలలో ఆలస్యంగా వెలుగుచూసింది. వైస్ ప్రిన్సిపల్ వేధింపుల కారణంగా భవనం మొదటి అంతస్తు నుంచి దూకి విద్యార్థిని తబిత ఆత్మహత్యకు యత్నించింది. దీంతో ఆమెను వెంటనే ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. ఈ ఘటనలో విద్యార్థిని కాలు విరిగినట్లు సమాచారం. వెంటనే వైస్ ప్రిన్సిపల్ మీద చర్యలు తీసుకోవాలని బాధిత కుటుంబ సభ్యులు డిమాండ్ చేస్తున్నారు.

## తిరుమలలో చిరుత సంచారం

తిరుమల : తిరుమలలో చిరుత పులి సంచారం కలకలం రేపింది. తిరుపతి జూ పార్క్ రోడ్డులో సంచరించిన చిరుతపులి తర్వాత తెల్లవారు జామున అలిపిరి వద్ద గాలిగోపురం వద్ద కనిపించడంతో భక్తులు భయాందోళనలకు గురయ్యారు. పులిని చంపేసినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. చిరుతపులి సంచారం దృశ్యాలు సీసీ కెమెరాల్లో రికార్డయ్యాయి. భయాందోళనలో భక్తులు... దీంతో దుకాణదారులతో పాటు భక్తులు కూడా భయభ్రాంతులకు గురవుతున్నారు. దీంతో టీటీడీ అధికారులు విజిలెన్స్ అధికారులతో పాటు అటవీ శాఖ అధికారులకు సమాచారం ఇచ్చారు.

## కూటమి ప్రభుత్వం పై మండిపడ్డ అంబటి

గుంటూరు : వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు టీడీపీ కూటమి ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. వైసీపీకి అనుకూలంగా వ్యాఖ్యలు చేసినందుకే పోసాని కృష్ణమురళిని లక్ష్యంగా చేసుకుని అరెస్ట్ చేశారని ఆరోపించారు. అరెస్ట్, కోర్టు విచారణ, రిమాండ్ చేయడం ఇవ్వని చీకటి రాజకీయాలకు నిదర్శనమని అంబటి అన్నారు. ఇది టీడీపీ–జనసేన ప్రభుత్వ దుర్మార్గమైన కుట్రగా అభివర్ణించారు. పోసాని వ్యాఖ్యలు అనుచితమని భావిస్తే, జనసేన అధినేత పవన్ కళ్యాణ్, టీడీపీ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్, టీడీపీ నేత పట్టాభి గతంలో చేసిన వ్యాఖ్యల గురించి ఏమంటారని అంబటి ప్రశ్నించారు. ఆ వ్యాఖ్యలు కూడా తీవ్ర విమర్శలకు, అనుచిత పదజాలానికి ఉదాహరణలేనని, అయితే అప్పట్లో వారిపై ఏ చర్యలు తీసుకోలేదని తెలిపారు. పోసాని కంటే వారే ఎక్కువ బూతులు మాట్లాడారా? లేదా? అన్నది ప్రజలే నిర్ణయించుకోవాలని అంబటి వ్యాఖ్యానించారు.

## జగిత్యాల సబ్ రిజిస్టార్ కార్యాలయంలో చోరీకి యత్నం

జగిత్యాల : పట్టణంలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో మధ్య రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు చొరబడి చోరీకి యత్నించారు. ఉదయం కార్యాలయం తెరిచేందుకు వచ్చిన సిబ్బంది గమనించి సబ్ రిజిస్ట్రార్ సమాచారం ఇవ్వడంతో వారు టౌన్ పోలీసులకు ఇచ్చిన సమాచారం మేరకు పట్టణ పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేస్తున్నారు. కాగా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఎలాంటి నగదు ఉండకపోవడం , విలువైన పత్రాలు ఉండడంతో పత్రాలు దొంగలించేందుకు గుర్తు తెలియని వ్యక్తులు చొరబడ్డట్లు అనుమానిస్తున్నారు. కాగా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో విలువైన పత్రాలు ఉండడంతోఇంటి దొంగల పనేనా అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. అంతేకాకుండా జగిత్యాల డీఎస్పీ కార్యాలయంతో పాటు కొద్ది దూరంలో జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ ఉండి నిరంతరం పోలీస్ హడావిడి ఉండే ఈ ప్రాంతంలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో చోరీకి యత్నించడం స్థానికంగా అందరినీ విస్మయపరుస్తుంది.

## మాస్టర్ ప్లాన్ రోడ్లలో పార్కింగ్ వాహనాలు తొలగించండి

తిరుపతి : నగరంలో నూతనంగా ఏర్పాటు చేసిన మాస్టర్ ప్లాన్ రోడ్లు, ఫ్రీ లెఫ్ట్ ల వద్ద అడ్డదిడ్డంగా పార్కింగ్ చేసిన వాహనాలను తొలగించాలని టౌన్ ప్లానింగ్ అధికారులను కమిషనర్ ఎన్.మౌర్య ఆదేశించారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక లో వచ్చిన ఫిర్యాదుల మేరకు మంగళవారం ఉదయం 41, 35 వార్డుల్లో డిప్యూటీ మేయర్ ఆర్.సి.మునిక్రిష్ణ, ఇంజినీరింగ్, హెల్త్, టౌన్ ప్లానింగ్, రెవెన్యూ అధికారులతో కలసి కమిషనర్ పరిశీలన చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో కొత్తగా వేసిన మాస్టర్ ప్లాన్ రోడ్లలో వాహనాలను నెలల తరబడి అడ్డదిడ్డంగా పార్కింగ్ చేయడం వలన రాకపోకలకు ఇబ్బందిగా ఉందని పలు పిర్యాదులు వచ్చాయని అన్నారు. పరిశీలించామని వెంటనే ఆ వాహనాలు తొలగించే ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. అలాగే అక్కడక్కడ మురుగునీటి కాలువలు లీక్ అవుతున్నాయని వాటిని మరమ్మత్తులు చేయిస్తున్నమని అన్నారు. ఇండ్ల వద్ద కాలువల్లో చెత్త వేయడం వలన ఈ పరిస్థితి వస్తోందని, ప్రజలు చెత్తను మీ ఇండ్లకు వచ్చే మా సిబ్బందికి అందించి సహకరించాలని అన్నారు. కాలువలు శుభ్రంగా ఉంచాలని, కింద పేరుకు పోయిన మట్టిని కూడా జెసిబి ల సాయంతో తొలగించి శుభ్రంగా ఉంచాలని అన్నారు. కమిషనర్ వెంట అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్ గోమతి, డి.ఈ.లు మధు, ఏసిపి మూర్తి, సర్వేయర్ కోటేశ్వర రావు, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య, తదితరులు ఉన్నారు.

# మంత్రివర్గ విస్తరణపై ప్లాన్ బీ



హైదరాబాద్ : తెలంగాణ మంత్రివర్గ విస్తరణపై.. చాలామంది మంది నేతలు ఆశలు పెట్టుకున్నారు. అమాత్య పదవి కోసం ఇప్పుడు వాళ్లంతా సరికొత్త వ్యూహాన్ని ఫాలో అవుతున్నారు. ప్రస్తుతం ప్రభుత్వంలో ఆరు బెర్తులు ఖాళీగా ఉండగా.. వీటిని దక్కించుకోవడం కోసం నేతలు వ్యూహ ప్రతివ్యూహాలు సిద్ధం చేసుకుంటున్నారు. నేరుగా మంత్రి పదవి కావాలని అడుగుతూనే.. ప్లాన్ ఃలో భాగంగా మరో ఎత్తుగడ వేస్తున్నారు. దీనిపై పార్టీలో ఆసక్తికర చర్చ మొదలైంది. ఇంతకీ మంత్రి పదవి రేసులో ఉన్న నేతలు ఎవరు.. వాళ్లు అనుసరిస్తున్న స్ట్రాటజీ ఏంటి..తెలంగాణలో కాంగ్రెస్ సర్కార్ ఏర్పడి.. ఏడాదిన్నర కావొస్తోంది. ఇప్పటికీ పూర్తి స్థాయిలో మంత్రివర్గం లేకుండానే.. ప్రభుత్వం రన్ అవుతోంది. ఖాళీగా ఉన్న బెర్తులను భర్తీ చేయాలని పార్టీ అధిష్టానం భావిస్తోంది. దీంతో ఖాళీగా ఉన్న ఆరు స్థానాల కోసం.. భారీ పోటీ కనిపిస్తోంది. ఇప్పటికే ఢిల్లీ వెళ్లి కొంతమంది నేతలు? అధిష్టాన పెద్దల ముందు తమ మనసులో కోరిక బయట పెట్టుకున్నారు. ఇదంతా ఒక వైపు చేస్తూనే.. మరోవైపు ప్లాన్ ః ఫాలో అవుతున్నారు. మంత్రి పదవి విషయంలో పార్టీపై ఒత్తిడి తీసుకొచ్చేందుకు రెడీ అవుతున్నారు. ఇదే ఇప్పుడు పార్టీలో కొత్త చర్చకు దారి తీస్తోంది. ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి.. మంత్రి పదవిపై కన్నేశారు. ఎప్పటి నుంచో ప్రయత్నాలు చేస్తున్నారు. ఐతే ఇప్పుడు ప్లాన్ ః ఫాలో అవుతున్నారు. మంత్రి పదవి విషయంలో రంగారెడ్డి జిల్లాకు అన్యాయం చేయొద్దనే నినాదం అందుకున్నారు. రాష్ట్ర జనాభాలో 42శాతం జనాభా.. ఒక్క ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోనే ఉందని.. దీంతో తనకు మంత్రిపదవి ఇవ్వాలని కోరుతున్నారు. తనకు మంత్రి పదవి ఇచ్చేందుకు సామాజిక సమీకరణాలు అడ్డుగా మారితే.. తాను రాజీనామా చేసేందుకు కూడా సిద్ధమంటున్నారు. తన నియోజకవర్గం నుంచి పార్టీ ఎవరిని సూచిస్తే వారిని గెలిపిస్తానని.. వారికైనా మంత్రి పదవి కట్టబెట్టాలని సూచిస్తున్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్ రావు కూడా ఇదే వరుసలో ఉన్నారు. జిల్లాలో పార్టీ కోసం పడిన కష్టాన్ని లెక్కలోకి తీసుకోవాలని.. తనకు కేబినెట్‌లో ఛాన్స్ ఇవ్వాలని పట్టుబడుతున్నారు. మంత్రి పదవి దక్కకపోతే.. ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని పార్టీ సీనియర్లు, సన్నిహితుల దగ్గర చెప్తున్నారట. ఇక మంత్రి పదవుల విషయంలో.. గతంలో తమకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, గడ్డం వివేక్ పట్టుబడుతున్నారు. దీనికి సంబంధించి ఇప్పటికే పార్టీ అగ్రనేతలను కలిసి.. తమకిచ్చిన హామీలను గుర్తు చేశారు. భువనగిరి పార్లమెంట్ గెలిపించుకొని వస్తే మంత్రి పదవి ఛాన్స్ ఉంటుందని.. లోక్‌సభ ఎన్నికల సమయంలో కోమటిరెడ్డి రాజగోపాల్‌కు పార్టీ పెద్దలు హామీ ఇచ్చారట.ఆ విషయాన్ని పదేపదే గుర్తుచేస్తూ.. పార్టీపై ఒత్తిడి తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నారు రాజగోపాల్. ఇక బీజేపీ నుంచి కాంగ్రెస్‌లోకి వచ్చేప్పుడు తనకు మంత్రి పదవి హామీ ఇచ్చారని.. దాన్ని నిలబెట్టుకోవాలని చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ కూడా పార్టీపై ప్రెషర్ పెంచినట్లు తెలుస్తోంది. ఇక అటు ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్‌రావు కూడా.. రాహుల్ కోటరి నుంచి ఒత్తిడి తీసుకొస్తున్నారట.ఇక అటు ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య కూడా.. యాదవ సామాజికవర్గానికి కేబినెట్‌లో స్థానం కల్పించాలని ఒత్తిడి తీసుకొస్తున్నారు. ఉమ్మడి ఏపీలో యాదవ సామాజికవర్గానికి ఖచ్చితంగా అవకాశం ఉండేదని.. ఇప్పుడు తనకు అవకాశం కల్పించాలని పట్టినపట్టు వీడడం లేదని టాక్. ఇక ఈ మధ్య సీనియర్ నేత వీహెచ్ ఇంట్లో మున్నూరు కాపు సామాజికవర్గ నేతల సమావేశం జరిగింది. మున్నూరుకాపు ఈక్వేషన్‌లో భాగంగా.. మంత్రి పదవి కోసం ఆది శ్రీనివాస్ కూడా ఒత్తిడి పెంచుతున్నారనే టాక్ వినిపిస్తోంది. ఓవరాల్‌గా అగ్రనేతలను కలవడం, విన్నపాలు వినిపించుకోవడంతో పాటు.. పార్టీ మీద ఒత్తిడి తీసుకువచ్చేలా ప్లాన్ బీతో నేతలు సరికొత్త వ్యూహాల అమలు చేస్తున్నారు. మరి ఇది వర్కౌట్ అవుతుందో లేదో చూడాలి

# రివర్స్ గేర్ లో ఆర్మూర్ కార్

నిజామాబాద్ : ఆ జిల్లా బీఆర్ఎస్‌కి కంచుకోట. కానీ ఇప్పుడు ఆ జిల్లాలో పార్టీ క్యాడర్‌కి ధైర్యం చెప్పే బాస్ కరువయ్యాడట. గత 10 ఏళ్లలో 8 నుంచి 9 ఎమ్మెల్యే స్థానాలు గెలుచుకున్న గులాబీ పార్టీ పరిస్థితి అక్కడ అంత దయనీయంగా ఎందుకు తయారైంది? ఆ జిల్లాలో మాజీ ఎమ్మెల్యేలు నియోజకవర్గాలకు ఎందుకు ముఖం చాటేస్తున్నారు?. పార్టీ అధినేత ఆదేశాలను సైతం ఎందుకు పట్టించుకోవడం లేదునిజామాబాద్ జిల్లాలో తాజా మాజీ ఎమ్మెల్యేల తీరు పై.. గులాబీ క్యాడర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పార్టీ కష్ట కాలంలో ఉంటే.. నేతలు నియోజకవర్గానికి ముఖం చాటేస్తుండటం కార్యకర్తలకు మింగుడు పడటం లేదంట. ప్రభుత్వానికి వ్యతిరేకంగా బీఆర్ఎస్ నిరసనలకు పిలుపునిస్తే జిల్లాలో సగానికి పైగా నియోజకవర్గాల్లో అసలు ఉలుకు పలుకే ఉండటం లేదంట. బాల్కొండలో మాజీ మంత్రి, ప్రస్తుత ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి అడపాదడపా నియోజకవర్గంలో పర్యటిస్తూ క్యాడర్‌ని కాపాడుకునే ప్రయత్నం చేస్తున్నారు. కామారెడ్డిలో బీఆర్ఎస్ మొత్తం ఖాళీ అయినట్లే అంటున్నారట. బాన్సువాలో మాజీ మంత్రి, మాజీ స్పీకర్, బీఆర్ఎస్ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి అధికార పార్టీలో చేరి కారు టైర్లను పంచర్ చేశారు. దాంతో అక్కడ గులాబీ పార్టీకి లీడర్ లేకుండా పోయాడు. ఆర్మూర్‌లో మొక్కుబడిగా కనిపిస్తున్న మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి కేసీఆర్ ఫామౌస్‌లోనే ఎక్కువ సమయం గడుపుతున్నారంట. బోధన్‌లో మాజీ ఎమ్మెల్యే షకీల్ అయితే ఓడినప్పటి నుంచి ఇప్పటి వరకు నియోజకవర్గం ముఖం చూడలేదు. షకీల్ దుబాయ్‌కి పరిమితం అవ్వడంతో ఆయన భార్య భార్య అయేషా ఫాతిమా ఇన్చార్జ్ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. అయితే రాజకీయాలకు



పూర్తిగా కొత్త అయిన ఆమె క్యాడర్‌ని కవడుకోలేక పోతున్నారు. ఇక నిజామాబాద్ అర్బన్, రూరల్, ఎల్లారెడ్డి, జుక్కల్ నియోజకవర్గ నేతలు కేటీఆర్ ఆదేశాలను కూడా లైట్ తీసుకున్నారట. ముందుండి నడిపించే నాయకుడు లేక పోవడంతో ఆ నియోజకవర్గాల్లో పార్టీ పిలుపునిచ్చిన కార్యక్రమాలను కూడా నిర్వహించే దిక్కు లేకుండా పోయిందంట. జామాబాద్ అర్బన్ నియోజకవర్గంలో పార్టీ దాదాపుగా ఖాళీ అయ్యిందట. మొన్నటి వరకు మేయర్‌గా బీఆర్ఎస్ నాయకుడు కొనసాగినప్పుడు అంతో ఇంతో హడావుడి కనిపించేది. అయితే కౌన్సిల్ కాలం చెల్లి మేయర్ పదవీ కాలం అయిపోవడంతో అర్బన్‌లో పార్టీకి లీడర్ లేకుండా పోయాడంట. మాజీ ఎమ్మెల్యే బీగాల గణేష్‌గుప్తా పార్టీని వీడే వారిని బుజ్జగించే ప్రయత్నం కూడా చేయడం లేదంట.నిజామాబాద్ రూరల్ లో మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ పార్లమెంట్ ఎన్నికల్లో ఓటమి అనంతరం. నియోజకవర్గం లోనే ఉన్నప్పటికీ.. ఆయన యాక్టివ్‌గా లేకపోవడంతో గులాబీ క్యాడర్ మొత్తం హస్తం గూటికి క్యూ కట్టారట. అధిష్టానం ఇప్పుడు రూరల్ నుంచి కాకుండా గతంలో బాన్సువాడ ఎమ్మెల్యేగా అనుభవం ఉన్న బాజిరెడ్డిని మళ్ళీ వచ్చే ఎన్నికల్లో అక్కడి నుంచే పోటీ చేయాలని చెపుతున్నా.. ఆయన సుముఖంగా లేరన్న ప్రచారం జరుగుతోంది. నిజామాబాద్ జిల్లాకు చెందిన ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పార్టీ క్యాడర్ని ఉత్సాహపరచడానికి జిల్లాలో పర్యటిస్తున్నా.. నేతలు, వారి సహకారం కరువవ్వడంతో పార్టీ పరిస్థితి నానాటికీ తీసికట్టు అన్నట్లు తయారైందన్న అభిప్రాయం వ్యక్తమవుతుంది.. ఓవరాల్‌గా చూస్తే జిల్లాలో కారు .. రివర్స్ గేర్లో .. ఫుల్ స్పీడ్‌తో.. పరుగులు పెడుతున్నట్లు కనిపిస్తోందిప్పుడు.

# కిషన్ వర్సెస్ రేవంత్



హైదరాబాద్: తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి.. ఒకవైపు ప్రతిపక్షాలను ఎదర్కొంటూ.. ఇంకోవైపు అభివృద్ధి, సంక్షేమంపై దృష్టి పెట్టారు. ఏడాది పాలనలో పెద్దగా పొరపాట్లు ఏమీ లేకపోయినా.. సడెన్‌గా ఇప్పుడు కేంద్ర మంత్రిని టార్గెట్ చేయడం తెలంగాణలో హాట్ టాపిక్ అయింది. ఈ విమర్శలు ప్రధానంగా తెలంగాణకు సంబంధించిన ప్రాజెక్టులు, నిధులు, మరియు కేంద్ర రాష్ట్ర సంబంధాల చుట్టూ తిరుగుతున్నాయి. రేవంత్ రెడ్డి తన వ్యాఖ్యల్లో కిషన్ రెడ్డిని తెలంగాణ అభివృద్ధికి అడ్డంకిగా చిత్రీకరిస్తూ, రాజకీయంగా బీజేపీని రక్షణాత్మకంగా నిలబెట్టే ప్రయత్నం చేశారు.రేవంత్ రెడ్డి తరచూ కిషన్ రెడ్డిని హైదరాబాద్ మెట్రో ఫేజ్–2, రీజనల్ రింగ్ రోడ్ మూసీ రివర్ పునరుజ్జీవన ప్రాజెక్టు వంటి కీలక ప్రాజెక్టులకు కేంద్రం నుంచి నిధులు, అనుమతులు రాకుండా అడ్డుకుంటున్నారని ఆరోపిస్తున్నారు. 2025 ఫిబ్రవరి 24న ఒక సభలో, 'నా మీద కోపంతో హైదరాబాను, తెలంగాణను అభివృద్ధి చేయకుండా కిషన్ రెడ్డి అడ్డుకుంటున్నాడు. బీజేపీ ఎంపీలు నాతో చెప్పారు నిధులు, పథకాలు తెలంగాణకు ఇవ్వొద్దని కిషన్ రెడ్డి అడ్డుపడుతున్నాడని' అని రేవంత్ వ్యాఖ్యానించారు. ఈ ఆరోపణల ద్వారా కిషన్ రెడ్డిని వ్యక్తిగత దురుద్దేశంతో పనిచేస్తున్నట్లు చిత్రీకరించారు.రేవంత్ రెడ్డి మరో ముఖ్యమైన విమర్శ ఏమిటంటే, కిషన్ రెడ్డి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌తో రహస్య ఒప్పందం కలిగి ఉన్నారని ఆరోపించడం. ఫిబ్రవరి 28, 2025న ఒక పత్రికా సమావేశంలో, 'కిషన్ రెడ్డి తెలంగాణ ప్రాజెక్టులను కేసీఆర్‌ను సంతోషపెట్టడానికి అడ్డుకుంటున్నారు. ఆరు సంవత్సరాల కేంద్ర మంత్రిగా ఒక్క ప్రాజెక్టును కూడా కేబినెట్‌లో తేలేలా చేయలేదు' అని విమర్శించారు. ఈ వ్యాఖ్యల ద్వారా కిషన్ రెడ్డి మరియు బీజేపీపై ప్రజల్లో అనుమానాలు సష్టించే ప్రయత్నం చేశారు. మూసీ రివర్ పునరుజ్జీవన ప్రాజెక్టు విషయంలో కిషన్ రెడ్డి ద్వంద్వ వైఖరిని రేవంత్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు. 'సబర్మతి, గంగా నదుల పునరుద్ధరణకు బీజేపీ నిధులు ఇస్తుంది, కానీ మూసీ ప్రాజెక్టుకు వస్తే కిషన్ రెడ్డి విషం చిమ్ముతున్నారు. ఇది రెండు మనసుల వైఖరి కాదా?' అని ప్రశ్నించారు. ఈ విమర్శ ద్వారా కిషన్ రెడ్డిని తెలంగాణ ప్రయోజనాలకు వ్యతిరేకంగా నిలబెట్టే ప్రయత్నం చేశారు.రేవంత్ రెడ్డి కిషన్ రెడ్డిని కేంద్ర మంత్రిగా విఫలమైనట్లు పదేపదే ఆరోపించారు. ఫిబ్రవరి 28, 2025న ఆయన రాసిన లేఖలో, 'తెలంగాణ కోసం రూ. 1.63 లక్షల కోట్ల ప్రాజెక్టులకు నిధులు తెచ్చే బాధ్యత కిషన్ రెడ్డిది. కానీ ఆయన తన వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి విమర్శలు చేస్తున్నారు' అని పేర్కొన్నారు. గతంలో జైపాల్ రెడ్డి, వెంకటస్వామి వంటి నాయకులు కేంద్ర మంత్రులుగా తెలంగాణకు ఎంతో చేశారని, కిషన్ రెడ్డి ఏం చేశారని ప్రశ్నించారు.రేవంత్ రెడ్డి ఈ విమర్శల ద్వారా కిషన్ రెడ్డిని టార్గెట్ చేయడం వెనుక రాజకీయ లక్ష్యం కనిపిస్తుంది. బీజేపీని తెలంగాణలో బలహీన పరచడం, కాంగ్రెస్ ప్రభుత్వ విజయాలను హైలైట్ చేయడం, మరియు ప్రతిపక్షాలైన ఃఖీూ, బీజేపీల మధ్య సంబంధం ఉన్నట్లు నరేటివ్ సష్టించడం దీని ఉద్దేశంగా కనిపిస్తోంది. ఉదాహరణకు, 'కిషన్ రెడ్డి ఇదేనా నీ నీతి నిధులు తీసుకరాని దద్దమ్మ నీకు ఓట్లు అడిగే అర్హత ఎక్కడిది?' అని రేవంత్ వ్యాఖ్యానించడం ద్వారా కిషన్ రెడ్డిని ప్రజల ముందు బాధ్యతారహితంగా చిత్రీకరించారు. ఈ విమర్శలకు కిషన్ రెడ్డి కూడా తీవ్రంగా స్పందిస్తూ, రేవంత్ ఆరోపణలను తిరస్కరించారు. ఫిబ్రవరి 28, 2025న ఆయన మాట్లాడుతూ, 'రేవంత్ రెడ్డి తన ప్రభుత్వ వైఫల్యాల నుంచి దష్టి మళ్లించడానికి నన్ను లక్ష్యంగా చేసుకుంటున్నారు. కేంద్రం పాలసీల ప్రకారం పనిచేస్తుంది, రేవంత్ బెదిరింపు రాజకీయాలు చేస్తున్నారు' అని ఎదురుదాడి చేశారు. ఖఖఖప్రాజెక్టుకు ఇప్పటికే అనుమతులు మంజూరైనట్లు, రాష్ట్రం సహకరించడం లేదని కూడా ఆరోపించారు.రేవంత్ రెడ్డి కిషన్ రెడ్డిని టార్గెట్ చేయడం రాజకీయ వ్యూహంలో భాగంగా కనిపిస్తుంది. ఈ విమర్శలు తెలంగాణ అభివద్ధి చుట్టూ కేంద్రీకతమై ఉన్నప్పటికీ, వ్యక్తిగత దాడులు, రాజకీయ ఆరోపణలతో కూడి ఉన్నాయి. ఈ రాజకీయ ఘర్షణ రాష్ట్రంలో కాంగ్రెస్–బీజేపీ మధ్య ఉద్రిక్తతను మరింత పెంచింది. మీకు ఈ విషయంలో ఏదైనా నిర్దిష్ట సంఘటన గురించి తెలుసుకోవాలనుకుంటే, దయచేసి చెప్పండి, మరింత వివరంగా సమాధానం ఇవ్వగలను!

# వివాహిత ఆత్మహత్య

హైదరాబాద్ : ఉన్నత చదువులు చదివి సాఫ్ట్వేర్ ఉద్యోగం చేస్తూ ఏర్పడిన పరిచయం ప్రేమగా మారిన జంట ప్రేమించి, పెద్దలను ఒప్పించి పెళ్లి చేసుకున్నారు. పెళ్లయిన ఆరు నెలలు గడవకముందే ఇద్దరి మధ్య తరచూ గొడవలు ప్రారంభమై తీవ్ర మనస్థాపానికి గురైన భార్య ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుంది. రాయదుర్గం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు పోలీసుల కథనం ప్రకారం? వికారాబాద్ జిల్లా, తోర్ మామిడి కమలాపురం ప్రాంతానికి చెందిన దేవిక (25) పుణేలో ఎంబిఏ పూర్తి చేసి నగరంలోని ఓ సాఫ్ట్ వేర్ సంస్థలో ఉద్యోగం చేస్తున్నది. ఐఐటి ఖరగ్ పూర్ లో ఇంజనీరింగ్ పూర్తి చేసిన మంచిర్యాలకు చెందిన సద్గుర్తి సతీష్ చంద్ర కూడా దేవిక పనిచేస్తున్న సాఫ్ట్ వేర్ సంస్థలోనే ఇంజనీర్ గా పనిచేస్తున్నాడు. ఒకే కార్యాలయం కావడంతో దేవిక, సతీష్ చంద్రల మధ్య పరిచయం ఏర్పడి, ప్రేమగా మారడంతో ఇద్దరు పెళ్లి చేసుకోవాలని నిర్ణయించుకున్నారు. ఇరువైపుల పెద్దలను ఒప్పించి గత ఆగస్టు 23వ తేదీన గోవాలో వైభవంగా వివాహం చేసుకున్నారు. వివాహం అనంతరం భార్య, భర్తలు రాయదుర్గం పరిధిలోని ప్రశాంతిహిల్స్ లో కాపురం పెట్టారు. పళ్లున కొద్దిరోజులకే భార్య, భర్తల మధ్య గొడవలు ప్రారంభమయ్యాయి. ఈ మధ్య కాలంలో ఇద్దరి మధ్య తరచూ గొడవలు చోటుచేసుకుంటున్నాయి. ఇదే క్రమంలో ఆదివారం రాత్రి 11 గంటల ప్రాంతంలో దేవిక, సతీష్ చంద్రలు ఇంట్లో గొడవ పడ్డారు. దీంతో మనస్థాపానికి గురైన దేవిక తన గదిలోకి వెళ్లి లోపలి నుంచి గడియ పెట్టుకుంది. శతీష్ చంద్ర సైతం ఇంట్లో నుంచి బయటకు వెళ్లి అర్ధరాత్రి 12 గంటల తరువాత తిరిగి వచ్చాడు. అప్పటికీ దేవిక గది తలుపులు పెట్టి ఉండడంతో తలుపు తట్టి చూడగా, లోపలి నుంచి గడియపెట్టి ఉండడంతో నిద్రపోయిందని భావించి తనగదిలోకి వెళ్లి నిద్రపోయాడు. తెల్లవారు జామున లేచిన సతీష్ చంద్ర మరోసారి దేవిక గది తలుపుతట్టినా స్పందించలేదు. ఉదయం పనిమనిషి వచ్చి తలుపుకొట్టినా దేవిక తలుపు తీయలేదు. మరోవైపు ఉదయం 10 గంటలకు దేవిక ఆఫీసుకు వెళ్లాల్సి ఉండగా, అప్పటికీ తలుపు తీయకపోవడంతో అనుమానం వచ్చిన సతీష్ చంద్ర గది తలుపులు బద్దలుకొట్టి చూడగా, గదిలో ఉన్న సీలింగ్ ఫ్యాన్ కు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకొని కనిపించింది. స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న రాయదుర్గం పోలీసులు సంఘటనా స్థలికి చేరుకొని మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. ఈమేరకు మృతురాలి తల్లి రామలక్ష్మి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. కాగా కట్నం కోసం తరచూ శతీష్ చంద్ర వేదించడంతోనే తన కుమార్తె మనస్తాపానికి గురై ఆత్మహత్య చేసుకుందని మృతురాలి తల్లి పోలీసులకు పిద్యాదు చేసింది.

## మెదక్ జిల్లాల్లో మృత్యువాత పడుతున్న కోళ్లు

మెదక్ : ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లోని ప్రజలను కొద్దిరోజులుగా బర్డ్ ఫ్లూ వణికిస్తుంది. బర్డ్ ఫ్లూ వేగంగా వ్యాప్తి చెందడంతో చికెన్ తినాలంటేనే ప్రజలు భయపడుతున్నారు. చికెన్ ముక్కలేనిదే ముద్దదిగని వారుసైతం నెల రోజులుగా చికెన్ కు దూరమయ్యారు. అయితే, గత వారం రోజులుగా బర్డ్ ఫ్లూ ఎఫెక్ట్ తగ్గుముఖం పట్టడంతో చికెన్ దుకాణాల వద్ద మాంసాహారుల క్యూ పెరుగుతోంది. ఫలితంగా ఇన్నాళ్లు తగ్గిన చికెన్ ధరలు ఒక్కసారిగా పెరిగాయి. అయితే, తాజాగా.. 8వేల కోళ్లు మృత్యువాత పడటం కలకలం సృష్టిస్తోంది.రాష్ట్రంలోని సంగారెడ్డి, మెదక్ జిల్లాల్లో బర్డ్ ఫ్లూ కలకలం రేగింది. వేల సంఖ్యలో కోళ్లు మృత్యువాత పడటమే ఇందుకు కారణం. ఈ రెండు జిల్లాల్లో ఏకంగా ఎనిమిది వేల కోళ్లు మృత్యువాత పడ్డాయి. సంగారెడ్డి జిల్లా చౌటకూర్ మండలం బొమ్మారెడ్డిగూడెం సమీపంలోని ఓ పౌల్ట్రీఫాంలో మూడు రోజుల వ్యవధిలో ఏడు వేల కోళ్లు మరణించాయి. మెదక్ జిల్లా కొల్చారం మండలం నాయిని జలాల్పూర్ లోని ఓ కోళ్ల ఫారంలో మూడు రోజుల్లో వెయ్యికి పైగా కోళ్లు వింత వ్యాధితో చనిపోయాయి. దీంతో బర్డ్ ఫ్లూ వల్లే ఈ కోళ్లు చనిపోయాయన్న చర్చ జోరుగాసాగుతుంది. దీంతో స్థానిక ప్రజలు వణికిపోతున్నారు.కోళ్లు మృత్యువాత పడిన ఫారంను జిల్లా పశువైద్య అధికారులు సందర్శించారు. చనిపోయిన కోళ్లను పరిశీలించి.. కొన్నింటిని పరీక్షల నిమిత్తం హైదరాబాద్ కు తరలించారు. అయితే కోళ్ల మృతికి స్పష్టమైన కారణాన్ని వెల్లడించలేదు. అంతేకాక.. మెదక్ జిల్లాలో మరో రెండు పౌల్ట్రీఫాంలలో వందల కోళ్లు మరణించడం గమనార్హం. మొత్తానికి బర్డ్ ఫ్లూ ప్రభావం తగ్గిపోయిందని చికెన్ షాపుల వద్దకు క్యూకట్టిన మాంసాహారాలకు మెదక్, సంగారెడ్డి జిల్లాల్లో వేల కోళ్లు మృత్యువాత పడటం ఆందోళనకు గురిచేస్తోంది.

# సీఎం మార్పు తప్పదా..

## - వరుస కామెంట్స్ పై అనుమానాలు



హైదరాబాద్ : తెలంగాణలో రోజురోజుకు రాజకీయ పరిణామాలు రసవత్తరంగా మారుతున్నాయి. ఎప్పుడు ఏ నేత ఏ బాంబు పేలుస్తాడో.. మంటలు రేపే మాటలు ఏం మాట్లాడుతారో అర్థం కాని పరిస్థితి. రాజకీయ పార్టీల్లో చోటుచేసుకునే పరిణామాలు కూడా ఊహించలేని పరిస్థితి ఉంది. ఈ నేపథ్యంలో.. త్వరలోనే తెలంగాణ సీఎం మార్పు ఉంటుందని.. తెలంగాణ కాంగ్రెస్‌కు కొత్తగా నియామకమైన ఇంఛార్జ్ మీనాక్షీ నటరాజన్ వచ్చింది అదే పని మీద అంటూ బాంబు పేల్చారు బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి. మీడియా ప్రతినిధులతో చిట్ చాట్ నిర్వహించిన ఏలేటి.. సంచలన వ్యాఖ్యలు చేశారు.తెలంగాణలో అతి త్వరలోనే ముఖ్యమంత్రి మార్పు ఉంటుందన్న సంకేతాలు స్పష్టంగా కనిపిస్తున్నాయంటూ ఏలేటి మహేశ్వర్ రెడ్డి అభిప్రాయపడ్డారు. మిషన్ ఛేంజ్ టాస్క్ మీదనే మీనాక్షి నటరాజన్ తెలంగాణకు ఏఐసీసీ ఇంఛార్జిగా వచ్చారంటూ కీలక కామెంట్ చేశారు. డిసెంబర్‌లోపే ముఖ్యమంత్రిని మార్చేందుకు మీనాక్షి రంగం సిద్ధం చేస్తున్నారని సంచలన ఆరోపణ చేశారు. మీనాక్షి నటరాజన్‌ను తీసుకురావడం వెనుక ఉత్తమ్ కే కీలక పాత్ర అని అన్నారు. రేవంత్ కి రాహుల్ గాంధీ అపాయింట్ మెంట్ ఇవ్వకపోవడం వెనుక ఉత్తమ్ కుమార్ రెడ్డి ఉన్నారనే చర్చ జరుగుతోందని మీడియాతో అన్నారు ఏలేటి.గతంలో తాను కాంగ్రెస్ లో పని చేశానని ఏలేటి గుర్తు చేశారు. ఢిల్లీలో తనకున్న సోర్స్, కాంగ్రెస్ ఇంటర్నల్ వర్గాల నుంచి అందుతున్న సమాచారం మేరకు తానీ వ్యాఖ్యలు చేశానన్నారు. డిసెంబర్ లో తెలంగాణ సీఎం మార్పు ఖాయమన్నారు. మీనాక్షి నటరాజన్ కు అదే టాస్క్ అప్పగించారని వ్యాఖ్యానించారు. తెలంగాణకు ఆమె వచ్చింది అదే పనిపై అన్నారు.ఇప్పటికే సీఎం కుర్చీ మీద భట్టి విక్రమార్క, ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కన్నేశారంటూ ఆరోపించారు. వనపర్తిలో పర్యటించిన సీఎం రేవంత్ రెడ్డి.. అక్కడ నిర్వహించిన సభలో మాట్లాడుతూ.. ఆడబిడ్డల ఆశీర్వాదం ఉంటే ఇంకా 20 ఏళ్లు తానే ముఖ్యమంత్రిగా ఉంటానంటూ చెప్పారని ఏలేటి గుర్తు చేశారు. తెలంగాణ ఆడబిడ్డల ఆశీర్వాదం కంటే.. ఢిల్లీ నుంచి వచ్చిన ఆడబిడ్డ ఆశీర్వాదమే ఇప్పుడు సీఎం రేవంత్ రెడ్డికి చాలా ముఖ్యమంటూ ఎద్దేవా చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ సర్కార్ పూర్తిగా గాడి తప్పిందని ఏలేటి విమర్శించారు. మంత్రుల తీరు ఎవరికి వారే యమునా తీరే అన్నట్లుగా ఉందని మండిపడ్డారు. ఒక్క మంత్రి కూడా సీఎంను లెక్క చేయడం లేదని ఎద్దేవా చేశారు. మంత్రుల పనితీరులోనూ చాలా మార్పులు వచ్చాయన్నారు. ఎవరికీ శాఖల మీద అవగాహన లేదని దుయ్యబట్టారు. ఇచ్చిన హామీలను గాలికి వదిలేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళలకు రూ.2500, నిరుద్యోగులకు 2 లక్షల ఉద్యోగాలు, కొత్త రేషన్ కార్డులు.. ఇలా అనేక పథకాలను గంగలో కలిపేశారంటూ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డిని గద్దె దింపేందుకే కింద నెగిటివ్ అయ్యేలా మంత్రులు ప్రవర్తిస్తున్నారంటూ సంచలన ఆరోపణలు చేశారు. కాంగ్రెస్‌లో ఏం జరిగేది ఎవరికీ తెలియదంటూ ఏలేటి కీలక వ్యాఖ్యలు చేశారు.ఇదిలా ఉంటే.. తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జ్‌గా మీనాక్షి నటరాజన్ ఇటీవలే బాధ్యతలు చేపట్టారు. ఈ బాధ్యతలు చేపట్టినప్పటిన క్షణం నుంచే.. ఆమె తనదైన స్టైల్‌లో ముందుకెళ్తున్నారు. పార్టీని మరింత బలోపేతం చేసేందుకు మీనాక్షీ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారరు. ఇప్పటికే.. విస్తృతస్థాయి సమావేశం నిర్వహించి ముఖ్య నేతలకు దిశానిర్దేశం చేసిన మీనాక్షి.. కీలక నిర్ణయాలు కూడా తీసుకున్నట్టు టాక్ నడుస్తోంది. ఈ క్రమంలోనే.. ప్రతిపక్ష నేతలు మీనాక్షి రాక గురించి తమదైన శైలిలో విమర్శలు, ఆరోపణలతో పాటు జోష్యాలు కూడా చెప్పేస్తున్నారు.

# పడిపోతున్న ఫెర్టిలిటీ రేటు

హైదరాబాద్ : తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో ఫర్టిలిటీ రేటు క్రమంగా తగ్గుతోంది. ఇది భారతదేశంలోని ఇతర రాష్ట్రాలతో పోలిస్తే గణనీయమైన ధోరణిని సూచిస్తోంది. ఫర్టిలిటీ రేటు అనేది ఒక స్త్రీ తన జీవితకాలంలో సగటున ఎంతమంది పిల్లలకు జన్మనిస్తుందనే సూచిక. ఈ రేటు తగ్గడం వల్ల జనాభా వృద్ధి, సామాజికఆర్థిక పరిస్థితులపై ప్రభావం పడుతుంది.తాజా జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే ప్రకారం, తెలంగాణలో ఫర్టిలిటీ రేటు 1.8కి పడిపోయింది. ఇది రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి (2014) గణనీయమైన తగ్గుదలను చూపిస్తోంది. 2015?16)లో ఈ రేటు 1.9గా ఉండగా, దీనికి ముందు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో (2011 సమయంలో) ఇది 1.8?2.0 మధ్య ఉండేది.నగరీకరణ: హైదరాబాద్ వంటి పెద్ద నగరాల్లో జీవనశైలి మార్పులు, విద్య, ఉపాధి అవకాశాలు పెరగడం. విద్య, అవగాహన: మహిళల్లో విద్యాస్థాయి పెరగడం, కుటుంబ నియంత్రణ పద్ధతుల గురించి అవగాహన పెరగడం.వివాహ వయస్సు పెరుగుదల: ఆలస్యంగా వివాహాలు జరగడం వల్ల పిల్లల సంఖ్య తగ్గుతోంది. ఆంధ్రప్రదేశ్‌లో కూడా ఫర్టిలిటీ రేటు ప్రకారం 1.7కి తగ్గింది, ఇది 1.8గా ఉండేది. దీని అర్థం ఈ రాష్ట్రంలోనూ జననాల సంఖ్య స్థిరంగా తగ్గుతోంది. ఈ రాష్ట్రంలో తగ్గుదలకు కారణాలు తెలంగాణతో సమానంగా ఉన్నప్పటికీ, కొన్ని అదనపు అంశాలు కూడా ఉన్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో మార్పు: గ్రామీణ ప్రాంతాల్లో కూడా కుటుంబ నియంత్రణ పద్ధతుల వినియోగం పెరగడం.ఆర్థిక ఒత్తిడి: జీవన వ్యయం పెరగడం వల్ల చిన్న కుటుంబాలకు ప్రాధాన్యత ఇవ్వడం.ప్రభుత్వ విధానాలు: కుటుంబ సంక్షేమ కార్యక్రమాలు, ఆరోగ్య సేవలు మెరుగుపడటం.భారతదేశంలో జనాభా స్థిరీకరణకు అవసరమైన రీప్లేస్‌మెంట్ రేటు 2.1 కాగా, తెలంగాణ (1.8), ఆంధ్రప్రదేశ్ (1.7) రెండూ ఈ స్థాయి కంటే తక్కువగా ఉన్నాయి. దీని వల్ల భవిష్యత్తులో జనాభా వృద్ధాప్యం సమస్య ఎదురవొచ్చే అవకాశం ఉంది.ఈ రెండు రాష్ట్రాల్లోనూ నగర ప్రాంతాల్లో ఫెర్టిలిటీ రేటు (తెలంగాణలో 1.7, ఆంధ్రప్రదేశ్‌లో 1.5) గ్రామీణ ప్రాంతాల కంటే (తెలంగాణలో 1.9, ఆంధ్రప్రదేశ్‌లో 1.8) తక్కువగా ఉంది.జనాభా సమతుల్యత సమస్య: ఫర్టిలిటీ రేటు ఇలాగే తగ్గితే, యువత సంఖ్య తగ్గి, వృద్ధుల సంఖ్య పెరిగే ప్రమాదం ఉంది.ఆర్థిక ప్రభావం: కార్మిక శక్తి తగ్గడం వల్ల ఆర్థిక వద్ధిపై ప్రతికూల ప్రభావం పడవచ్చు. సామాజిక మార్పులు: చిన్న కుటుంబాల వల్ల సాంప్రదాయ కుటుంబ వ్యవస్థలో మార్పులు రావచ్చు.తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో ఫర్టిలిటీ రేటు తగ్గడం విద్య, నగరీకరణ, ఆర్థిక అవసరాలు వంటి ఆధునిక జీవన శైలి కారణాల వల్ల జరుగుతోంది. ఇది స్వాగతించదగిన మార్పు అయినప్పటికీ, దీర్ఘకాలంలో జనాభా సంబంధిత సవాళ్లను ఎదుర్కోవడానికి ప్రభుత్వాలు సన్నద్ధం కావాల్సిన అవసరం ఉంది.

# పిల్లల్ని కనండి... మహాప్రభో...

చెన్నై : చైనాలో జనాభా సంక్షోభం ఏర్పడింది. జనాభాను పెంచడానికి ఆ దేశం రకరకాల ప్రయత్నాలు చేస్తోంది. ఉద్యోగులకు సరికొత్త అవకాశాలు కల్పిస్తోంది. ఇక జపాన్ కూడా అదే పని చేస్తోంది. దక్షిణ కొరియాలోను జనాభా సంక్షోభం తీవ్రంగా ఉంది.. ఇక మన దేశంలో అలాంటి పరిస్థితులు లేకపోయినప్పటికీ.. భవిష్యత్తులో ఇలాంటి దుస్థితి ఉండదన్న గ్యారెంటీ లేదు మన దేశానికి వస్తే దక్షిణ భారతదేశంలో జనాభా సంక్షోభం ఉంది. అందువల్లే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ పిల్లల్ని కనాలని ప్రజలకు పిలుపునిస్తున్నారు. వీలైనంతమంది ఎక్కువ పిల్లల్ని కంటే బాగుంటుందని.. వినియోగదారుల మార్కెట్ పెరిగి రాష్ట్రాలు బాగుపడతాయని చెబుతున్నారు. జనాభా ఎక్కువగా ఉండటం వల్లే ఉత్తర భారత దేశంలో పార్లమెంటు స్థానాలు ఎక్కువగా ఉన్నాయని.. ఆ రాష్ట్రాలకు చెందిన నాయకులే దేశాన్ని పరిపాలిస్తున్నారని వారు చెబుతున్నారు. ఎన్డీఏ ప్రభుత్వంలో చంద్రబాబు ఉన్న నేపథ్యంలో పార్లమెంటు స్థానాల గురించి మాట్లాడకపోయినప్పటికీ.. తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ మాత్రం నేరుగా ఇదే విషయాన్ని స్పష్టం చేస్తున్నారు. త్వరలో తమిళనాడు రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు జరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో స్టాలిన్ పార్లమెంటు స్థానాలు, హిందీ వ్యతిరేక అంశాలను తెరపైకి తెచ్చారు. ప్రస్తుతం తమిళనాడులో డీఎంకే ప్రభుత్వం అధికారంలో ఉంది. ముఖ్యమంత్రిగా స్టాలిన్ ఉన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన విధానానికి వ్యతిరేకంగా డీఎంకే కార్యకర్తలు అక్కడ ఉద్యమం చేస్తున్నారు. తమిళనాడు రాష్ట్రంపై హిందీని బలవంతంగా రుద్దకూడదని డిమాండ్ చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలపై హిందీతో రాసిన అక్షరాలను నలుపు రంగుతో తుడిచివేస్తున్నారు.త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ మరోసారి అధికారం దక్కించుకోవడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. ఇందులో భాగంగా తమ ప్రభుత్వం చేసిన తప్పులను డైవర్ట్ చేయడానికి తెలివిగా జాతీయ అంశాలను ఎంచుకుంటున్నారు.. రాజకీయ ప్రాబల్యం తగ్గిపోతున్న నేపథ్యంలో.. వీలైనంత ఎక్కువ మంది పిల్లల్ని కనాలని.. అప్పుడే దక్షిణ భారత దేశంలో తమిళనాడు కీలకంగా ఉంటుందని స్టాలిన్ వ్యాఖ్యానించారు. తమిళనాడులో జరిగిన ఓ సభలో స్టాలిన్ కీలక వ్యాఖ్యలు చేశారు."గతంలో కుటుంబ నియంత్రణను విజయవంతంగా అమలు చేశాం. ఇప్పుడు పిల్లల్ని కనాలని పిలుపునిస్తున్నాం. అందువల్లే ప్రజలు నా మాట వినడానికి కోరుతున్నామని" స్టాలిన్ పేర్కొన్నారు.. స్టాలిన్ చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో బిజెపి, ఇతర పార్టీలు భిన్నంగా స్పందిస్తున్నాయి. "డీఎంకే ప్రభుత్వం ఆధ్వర్యంలో అనేక కుంభకోణాలు జరిగాయి. ఇప్పుడు ఎన్నికల్లో ఆ విషయం బయటపడుతుందని స్టాలిన్ భయపడుతున్నారు. అందువల్లే డైవర్ట్ పాలిటిక్స్ కు తెర తీశారు. ఇప్పటికే డిఎంకె నేతలపై ఈడీ కేసులు నమోదు చేసింది. అక్రమాలకు పాల్పడ్డారని అభియోగాలు నమోదు చేసింది. అవినీతి మరకలను తుడిచి వేసుకునే ధైర్యం లేక స్టాలిన్ ఇలాంటి పనికిమాలిన వ్యాఖ్యలు చేస్తున్నారు. ప్రజలకు వాస్తవాలు మొత్తం తెలుసని" బిజెపి నాయకులు ఆరోపిస్తున్నారు.

# గులాబీ భజనలో తీన్మార్ టీమ్



వరంగల్ : అధికారంతమున చూడాలి అయ్య వారి చిత్రాలు.. ఈ సామెత కేవలం రాజకీయ నాయకులకే కాదు.. మీడియా అధిపతులకు.. యూట్యూబర్లకు కూడా ఇది వర్తిస్తుంది.. అందువల్లే నయా కాలంలో ప్రజలు ఎవరినీ నమ్మని పరిస్థితి నెలకొంది. మీడియాధిపతులు చెబుతున్న నీతులను.. ప్రసారం చేస్తున్న వార్తలను ఎవరూ విశ్వసించని దుస్థితి ఏర్పడింది.తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్ మొదట్లో వి6 ఛానల్ లో పనిచేసేవారు. ఆ తర్వాత క్యూ న్యూస్ పేరుతో యూట్యూబ్ ఛానల్ ఏర్పాటు చేశారు. ప్రశ్నించే గొంతుకగా తనను తాను అభివర్ణించుకున్నారు. నాడు భారత రాష్ట్ర సమితి ప్రభుత్వంపై ఏకంగా యుద్ధమే ప్రకటించారు. ఒక సైన్యాన్ని కూడా ఏర్పాటు చేసుకున్నారు. నాడు భారత రాష్ట్ర సమితి తీన్మార్ మల్లన్న పై ప్రత్యక్షంగా, పరోక్షంగా ఒత్తిడి తీసుకొచ్చింది. పలుమార్లు కేసులు పెట్టింది. జైళ్లకు కూడా పంపించింది. ఈ క్రమంలో తీన్మార్ మల్లన్న ను నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ బయటికి తీసుకొచ్చారు. అమిత్ షా సమక్షంలో బిజెపిలో చేర్పించారు. ఆ తర్వాత కొంతకాలానికే తీన్మార్ మల్లన్న బిజెపి నుంచి బయటికి వచ్చారు. అనంతరం కాంగ్రెస్ లో చేరారు. పల్లా రాజేశ్వర్ రెడ్డి రాజీనామా ద్వారా ఖాళీ అయిన ఎమ్మెల్సీ స్థానంలో పోటీ చేశారు. కాంగ్రెస్ తరపున తీన్మార్ మల్లన్న పోటీ చేసి గెలిచారు.కాంగ్రెస్ పార్టీ తరపున గెలిచిన మల్లన్న.. ఇటీవల ప్రభుత్వం నిర్వహించిన కుల గణనపై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. ఓ సామాజిక వర్గంపై మండిపడ్డారు. అనుచిత వ్యాఖ్యలు చేశారు. దీంతో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం షోకాజ్ నోటీస్ జారీ చేసింది. దీనికి తీన్మార్ మల్లన్న సమాధానం చెప్పకపోవడంతో వేచి చూసిన పార్టీ అధిష్టానం ఆయనను సస్పెండ్ చేసింది. ఆ తర్వాత తీన్మార్ మల్లన్న తన క్యూన్యూస్ ద్వారా కాంగ్రెస్ పార్టీని విమర్శించడం మొదలుపెట్టారు. ప్రభుత్వం తీసుకుంటున్న ప్రతి నిర్ణయాన్ని ఎండగట్టడం ప్రారంభించారు. ఇదే క్రమంలో భారత రాష్ట్ర సమితి కీలక నాయకులు కవిత, హరీష్ రావు, కేటీఆర్ మాట్లాడిన మాటలకు ప్రయారిటీ ఇవ్వడం మొదలుపెట్టారు. దీంతో సోషల్ మీడియాలో రకరకాలుగా చర్చలు జరుగుతున్నాయి. క్యూ న్యూస్ లో వస్తున్న వీడియోలను భారత రాష్ట్ర సమితి నాయకులు ప్రచారం చేయడం సరికొత్త చర్చకు కారణమవుతోంది. ఈ లెక్కన తీన్మార్ మల్లన్న భారత రాష్ట్ర సమితిలో చేరుతారని కొంతమంది కాంగ్రెస్ నాయకులు వ్యాఖ్యలు చేస్తున్నారు. మొదట్లో బిజెపి.. తర్వాత కాంగ్రెస్.. ఇప్పుడు భారత రాష్ట్ర సమితి.. అతి తక్కువ కాలంలోనే ఎక్కువ పార్టీలు మారిన నాయకుడిగా తీన్మార్ మల్లన్న నిలిచిపోతారని కాంగ్రెస్ నాయకులు ఎద్దేవా చేస్తున్నారు. ఇప్పుడు భారత రాష్ట్ర సమితికి భజన చేయడానికి తీన్మార్ మల్లన్న కంకణం పట్టుకున్నారని.. ఇకపై అదే పని చేస్తారని వారు ఈ సందర్భంగా తీన్మార్ మల్లన్న పై విమర్శలు గుప్పిస్తున్నారు.

# కశ్మీర్ లా మారిపోయిన రాజస్థాన్

జైపూర్ : రాజస్థాన్ ఈ పేరు వినిపిస్తే చాలు ఎడారి గుర్తుకువస్తుంది.. మండే ఎండలు, ఇసుక దిబ్బల ప్రాంతం కళ్ళ ముందు కనిపిస్తుంది. ఇక మామూలుగా ఫిబ్రవరి నుంచే అక్కడ ఉష్ణోగ్రతలు మండిపోతుంటాయి.. జనాలకు చుక్కలు చూపిస్తుంటాయి.విస్తరించిన ఎడారికి, కనుచూపుమేర కనిపించే ఇసుకదిబ్బలకు నెలవైన రాజస్థాన్ రాష్ట్రంలో ఫిబ్రవరి నెల నుంచే ఎండలు మండిపోతుంటాయి. ఈ ఎండల వల్ల అక్కడ అనధికారిక కర్ఫ్యూ వాతావరణం నెలకొంటుంది. అయితే ఇప్పుడు రాజస్థాన్ రాష్ట్రం కాశ్మీర్ ప్రాంతాన్ని తలపిస్తోంది. రాజస్థాన్ రాష్ట్రంలోని చురు ప్రాంతం మంచుతో నిండిపోయింది. వాతావరణంలో చోటు చేసుకున్న మార్పుల వల్ల రాజస్థాన్ లో శుక్రవారం వడగళ్ల వర్షం కురిసింది. దీంతో ఆ ప్రాంతం మొత్తం మంచు గడ్డలతో నిండిపోయింది. ఫలితంగా అది కాశ్మీర్ ప్రాంతాన్ని తలపిస్తోంది. వడగళ్ల వర్షం కురవడం వల్ల పంటలు మొత్తం దెబ్బతిన్నాయి. ప్రస్తుతం అక్కడ రాగి, సజ్జ, బంగాళదుంప పంటలు కోతకు వచ్చాయి.. ఈ సమయంలో వడగళ్ల వర్షం కురవడంతో రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది.. సాధారణంగా ఫిబ్రవరి రెండవ వారం నుంచి రాజస్థాన్ రాష్ట్రంలో ఎండలు విపరీతంగా ఉంటాయి. ఈ ఎండల వల్ల అక్కడ జనజీవనం స్తంభించిపోతుంది..రాజస్థాన్ రాష్ట్రం అంటే నిప్పులు కురిపించే ఎండలు గుర్తుకు వస్తాయి. విస్తరించిన థార్ ఎడారి మదిలో మెదులుతుంది. ఇసుక దిబ్బలు, ఒంటెలతో ఆ ప్రాంతం ఒక రకమైన వాతావరణంలో కనిపిస్తుంది. సాధారణంగా ఫిబ్రవరి నెల నుంచే రాజస్థాన్ రైతులు గొర్రెలు, మేకలు, ఆవులను మేత కోసం ఇతర ప్రాంతాలకు తీసుకెళ్తుంటారు. జూన్ వరకు కూడా వారు అక్కడే ఉంటారు. ఫిబ్రవరి నుంచి రాజస్థాన్ లో ఉష్ణోగ్రతలు సగటు కంటే ఎక్కువగానే నమోదవుతుంటాయి. ఇక మార్చిలో అయితే ఎండలు మండిపోతుంటాయి. ఏప్రిల్, మే నెలల గురించి అయితే ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం ఉండదు. అయితే ఫిబ్రవరి నెలలో ఎండలు కొట్టాల్సిన రాజస్థాన్ రాష్ట్రంలో.. వడగళ్ల వర్షం కురిసింది. వాతావరణంలో చోటు చేసుకున్న మార్పుల వల్ల మంచు గడ్డలు పడ్డాయి . దీంతో ఆ ప్రాంతం మొత్తం కాశ్మీర్ రాష్ట్రాన్ని తలపిస్తోంది. రాజస్థాన్ రాష్ట్రం లోని కొంత ప్రాంతం హిమాలయాలకు దగ్గరగా ఉంటుంది. చలికాలంలో ఇక్కడ ఉష్ణోగ్రతలు దారుణంగా పడిపోతుంటాయి. మంచు కూడా విపరీతంగా కురుస్తూ ఉంటుంది. అయితే అలాంటి వాతావరణం ఫిబ్రవరిలో చోటు చేసుకోవడం అక్కడి ప్రజలకు కూడా ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. చేతికి వచ్చిన పంటలు దెబ్బ తినడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. తమను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఇక రాజస్థాన్ రాష్ట్రంలో కురిసిన మంచు వర్షానికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో తెగ చక్కర్లు కొడుతున్నాయి. "మండే ఎండలతో ఉక్కిరిబిక్కిరయ్యే మాకు మంచు వర్షం కాస్త సాంత్వన కలిగించింది. దీనివల్ల మాకు ఎండ నుంచి ఉపశమనం దక్కిందని" సోషల్ మీడియాలో రాజస్థాన్ వాసులు పేర్కొంటున్నారు.రాజస్థాన్ రాష్ట్రంలో నిత్యం భారీగా ఉష్ణోగ్రతలు నమోదు అవుతుంటాయి. ప్రస్తుతం మొన్నటి వరకు అక్కడ ఎండలు దంచి కొట్టాయి. అలాంటి చోట మంచు వర్షం కురిసింది. ఇప్పుడు ఆ ప్రాంతం మొత్తం కాశ్మీర్ రాష్ట్రాన్ని తలపిస్తోంది.

# టిప్పు సుల్తాన్ వారసుడినంటూ నిరుద్యోగులకు టోకరా..

వరంగల్ : తాను టిప్పు సుల్తాన్ వారసుడినంటూ ఓ డాక్టర్ మోసాలకు తెరలేపాడు. ఉద్యోగాలు ఇప్పిస్తానంటూ అమాయకులను నమ్మించాడు. అనంతరం వారి నుంచి రూ.5.56 కోట్ల వరకు వసూలు చేసి ఉడాయించాడు. బాధితుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన పోలీసులు.. తాజాగా అతన్ని అరెస్టు చేశారు.తమిళనాడు రాష్ట్రం కుంభం ప్రాంతానికి చెందిన అబ్దుల్ రహీం సుల్తాన్ రాజా.. 2010లో రష్యాలో ఎంబీబీఎస్ చదివాడు. ఆ తరువాత సంగారెడ్డి జిల్లాకు వచ్చి అక్కడ ఓ ఫార్మసీ కాలేజీలో సీఎంవోగా పని చేశాడు. అనంతరం కరీంనగర్, హుస్నాబాద్ తదితర ప్రాంతాల్లో పని చేశాడు. ఆ తరువాత 2020లో జనగామలోని హనుమకొండ మార్గంలో కేకే హాస్పిటల్ పేరున ప్రైవేటు క్లీనిక్ ఓపెన్ చేసి నిర్వహిస్తున్నాడు.జనగామలో హాస్పిటల్ నడుపుతున్న సుల్తాన్ రాజా తన వద్దకు చికిత్స కోసం వచ్చే అమాయకులతో పరిచయం పెంచుకున్నాడు. వారితో మాట కలిపి తాను టిప్పు సుల్తాన్ వారసుడినని, టిప్పు సుల్తాన్ మెమోరియల్ ట్రస్ట్ ఛైర్మన్ తానేనంటూ అందరినీ నమ్మించాడు. కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వం ట్రస్ట్ కు రూ.700 కోట్లు కేటాయించిందని, ఆ డబ్బులతో ట్రస్ట్ పేరిట హైదరాబాద్‌లో మెడికల్ కాలేజీ నిర్మిస్తానని చెప్పుకొచ్చాడు. అందులో వివిధ పనులకు సంబంధించిన కాంట్రాక్టులు, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానంటూ అమాయకులను నమ్మించాడు.కర్నాటక ప్రభుత్వం నుంచి రూ.700 కోట్లు ట్రస్ట్‌కు వస్తున్నాయని ఓ డీడీ తయారు చేసిన అబ్దుల్ రహీం సుల్తాన్ రాజా.. బిల్డింగ్ ఎలక్ట్రికల్ కాంట్రాక్ట్ ఇప్పిస్తానని జనగామ పట్టణానికి చెందిన ఎలక్ట్రిసిటీ కాంట్రాక్టర్ వసీం అక్తర్‌కు చెప్పాడు. కాంట్రాక్ట్ ఇప్పించేందుకు వసీం అక్తర్‌తో బేరం కుదుర్చుకుని రూ.1.17 కోట్లు తీసుకున్నాడు. తన పలుకుబడితో హైదరాబాద్‌లోని ఈఎస్ఐ ఆసుపత్రిలో ఉద్యోగాలు ఇప్పిస్తానని.. జనగామకు చెందిన మేకల ఆనంద్ కుమార్ నుంచి 2021లో రూ.3.75 లక్షలు, గాడెపాక రాజ్ కుమార్ వద్ద నుంచి రూ.5.50 లక్షలు, పిపిరె సిద్దార్థ నుంచి రూ.5.50 లక్షలు, మరో ముగ్గురు వ్యక్తుల నుంచి రూ.14.75 లక్షల చొప్పున వసూలు చేశాడు.2023లో జనగామకు చెందిన మారబోయిన పాండు నుంచి రూ.5 లక్షలు తీసుకున్నాడు. హైదరాబాద్ కు చెందిన ఎస్వీఎన్ చారీ అలియాస్ ఆచార్య(ఆడిటర్) వద్ద రూ.1.70 కోట్లు, రాజు అనే వ్యక్తి వద్ద రూ.50 లక్షలు, 2014లో కరీంనగర్ కు చెందిన సీహెచ్ అనిల్ వద్ద రూ.2 కోట్లు తీసుకున్నాడు.

కానీ అబ్దుల్ రహీం ఇచ్చిన హామీ మేరకు ఉద్యోగ అవకాశాలు, కాంట్రాక్టులు రాకపోవడంతో వారంతా అతడిని నిలదీశారు. దీంతో తన అకౌంట్ కు ఇప్పుడే డబ్బులు వస్తున్నాయంటూ ఇంకో ఫోన్ నుంచి తన ఫోన్ కు మెసేజ్ లు పంపించుకుని బాధితులకు చెప్పి నమ్మించాడు. ఇలా మొత్తంగా రూ.5.56 కోట్లకు పైగా లాగేశాడు.టిప్పు సుల్తాన్ వారసుడినంటూ నిరుద్యోగులకు టోకరా..టిప్పు సుల్తాన్ వారసుడినంటూ నిరుద్యోగులకు టోకరా..బాధితుల నుంచి రూ.5.56 కోట్లకు పైగా వసూలు చేసిన అబ్దుల్ రహీం.. దాదాపు 8 నెలల నుంచి తప్పించుకు తిరుగుతున్నాడు. బాధితులు జనగామ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఈ క్రమంలో సోమవారం సాయంత్రం అబ్దుల్ రహీం సుల్తాన్ రాజా జనగామలోని కేకే ఆసుపత్రికి వచ్చాడు. సీఐ దామోదర్ రెడ్డి, తన సిబ్బందితో వెళ్లి అదుపులోకి తీసుకున్నారు. అతడిని విచారించగా.. అసలు విషయాన్ని అబ్దుల్ రహీం సుల్తాన్ రాజా ఒప్పుకున్నాడు.

# మారుతోన్న టాలీవుడ్..

హైదరాబాద్ : ఇప్పటివరకు తెలుగు సినిమా ఇండస్ట్రీలో చాలామంది నటులు మంచి విజయాలను సాధిస్తూ ముందుకు సాగుతున్నారు. ఇక ఎంతమంది ఎన్ని విజయాలు సాధించినా కూడా తెలుగు సినిమా ఇండస్ట్రీ స్థాయి అనేది పెరగాలంటే ఇండియన్ సినిమా ఇండస్ట్రీ మొత్తాన్ని మన వైపు తిప్పుకోవాల్సిన అవసరమైతే ఏర్పడింది. సరిగ్గా ఇదే సమయంలో రాజమౌళి లాంటి దర్శకుడు బాలీవుడ్ ప్రేక్షకులను మన వైపు తిప్పే ప్రయత్నం చేసి సక్సెస్ అయ్యాడు. ఇక ఆయన వేసిన బాటలోనే ప్రతి దర్శకుడు నడుస్తూ ముందుకు సాగడమే కాకుండా భారీ విజయాలను కూడా అందుకోవడం విశేషం?ప్రస్తుతం తెలుగు సినిమా ఇండస్ట్రీ ఇండియన్ సినిమా ఇండస్ట్రీని శాసించే స్థాయికి ఎదిగింది. బాహుబలి సినిమాతో ఒక్కసారిగా ఇండియన్ సినిమా ఇండస్ట్రీలో తెలుగు సినిమాల హవా ఏంటో చూపించిన రాజమౌళి ఆ తర్వాత చేసిన 'త్రిబుల్ ఆర్' సినిమాతో తెలుగు సినిమా స్థాయిని అమాంతం పెంచేశాడు. ఇక రీసెంట్ గా పుష్ప 2 సినిమాతో అల్లు అర్జున్ సైతం భారీ విజయాన్ని అందుకోవడమే కాకుండా ఇండియన్ సినిమా ఇండస్ట్రీ నుంచి వచ్చే సినిమాల స్టామినా ఏంటో బాలీవుడ్ వాళ్లకు మరోసారి తెలిసేలా చేశాడు. ఇక సుకుమార్ డైరెక్షన్ లో వచ్చిన ఈ సినిమా 1850 కోట్లకు పైన కలెక్షన్లను రాబట్టి తెలుగు సినిమా హవా ఎలా ఉంటుందో రుచి చూపించాడు. తెలుగు సినిమా అంటే ఇప్పుడు ఒక స్టాండర్డ్ అయితే ఉంది. పాన్ ఇండియాలో మన సినిమాల కోసం ఎదురుచూసే అభిమానులు ఉన్నారని చెప్పడంలో ఎంత మాత్రం అతిశయోక్తి లేదు. మరి ఇలాంటి సందర్భంలో కొంతమంది దర్శకులు మాత్రం మన తెలుగు సినిమాలు రొటీన్ రొట్ట కామెడీ సినిమాలే అంటూ ఇప్పుడు కూడా అవే కమర్షియల్ సినిమాలను చేస్తూ ముందుకు సాగుతున్నారు.ఒకవైపు ఇండియన్ సినిమా ఇండస్ట్రీలో నెంబర్ వన్ పొజిషన్ ని దక్కించుకోవడానికి తెలుగు సినిమా ఇండస్ట్రీ ముందుకు దూసుకెళ్తుంటే, వీళ్ళు ఇంకా రొటీన్ కమర్షియల్ సినిమాలను చేస్తూ ఇండస్ట్రీని మరోసారి వెనక్కి లాగే ప్రయత్నం చేస్తున్నారు అంటూ కొంతమంది సినిమా మేధావులు సైతం ఆ దర్శకుల మండి పడుతున్నారు.ఇక ఏది ఏమైనా కూడా ఇండియన్ సినిమా ఇండస్ట్రీ లో మనవాళ్లకు ఒక గొప్ప గుర్తింపైతే ఉంది. ఇక మీదట కూడా అదే గౌరవాన్ని కాపాడుకుంటూ వరుసగా బ్లాక్ బస్టర్ సక్సెస్ లను అందించినట్లైతే ఇండియన్ సినిమా ఇండస్ట్రీని ఏలేది మనమే అని గర్వంగా చెప్పుకోవడంలో ఎంత మాత్రం సందేహమైతే లేదు.ఇక ప్రస్తుతం రాజమౌళి మహేష్ బాబుతో చేస్తున్న పాన్ వరల్డ్ సినిమా మీదనే అందరి దృష్టి అయితే ఉంది.

ఈ సినిమా 2027 వ సంవత్సరంలో ప్రేక్షకుల ముందుకు రాబోతున్న సందర్భంలో ఈ సినిమా కోసం ప్రతి ఒక్కరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. మరి ఈ సినిమా కనుక 3,000 కోట్లకు పైన కలెక్షన్లు రాబట్టినట్లైతే ఇక తెలుగు సినిమా ఇండస్ట్రీని ఆపేవారు మరెవరు ఉండరని చెప్పడంలో ఎంత మాత్రం అతిశయోక్తి లేదు?

# స్వయం సహాయక సంఘాలకు బస్సులు

హైదరాబాద్ : తెలంగాణ ప్రభుత్వం మరోసారి కీలక నిర్ణయం తీసుకుంది. స్వయం సహాయక సంఘాలకు ఆర్టీసీ అద్దె బస్సులను కేటాయిస్తూ జీవో జారీ చేసింది. అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజున 150 బస్సులను మహిళా సంఘాలకు అందివ్వనున్నారు. ఈ కార్యక్రమాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు.మహిళా సంఘాలకు ఆర్టీసీ అద్దె బస్సుల కేటాయింపుపై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. స్వయం సహాయక సంఘాలకు బస్సులను కేటాయిస్తూ.. ఉత్తర్వులు జారీ చేసింది. తొలి విడతలో 150 మండల సమాఖ్యలకు బస్సులు కేటాయించనున్నారు. త్వరలో మిగిలిన 450 సమాఖ్యలకు ఆర్టీసీ అద్దె బస్సులు ఇవ్వనున్నారు. ఒక్కో బస్సుకు రూ.77,220 అద్దె చెల్లించనుంది తెలంగాణ ఆర్టీసీ.ఈ బస్సుల కొనుగోలుకు కూడా ప్రభుత్వమే బ్యాంకు గ్యారంటీ ఇవ్వనుంది. దేశంలోనే తొలిసారిగా స్వయం సహాయక సంఘాలకు అద్దె ఆర్టీసీ బస్సులు రానున్నాయి. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మార్చి 8న పరేడ్ గ్రౌండ్ వేదికగా 50 బస్సులను లాంఛనంగా ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్ పాల్గొననున్నారు. మహిళలకు స్వయం ఉపాధి కల్పించి వారిని ఆర్థికంగా ప్రోత్సహించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందితేనే సమాజం అభివృద్ధి చెందుతుందని తెలంగాణ ప్రభుత్వం విశ్వసిస్తుంది. తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే స్వయం సహాయక సంఘాలకు అనేక పథకాలు, కార్యక్రమాల ద్వారా సహాయం అందిస్తుంది.బ్యాంకు లింకేజీ ద్వారా తక్కువ వడ్డీకే రుణాలు అందిస్తుంది. నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తుంది. ఉపాధి అవకాశాలు కల్పించడానికి సహాయపడుతుంది. మార్కెటింగ్ సౌకర్యాలు కల్పిస్తుంది. ప్రభుత్వం "మహిళా శక్తి" పేరుతో పలు రకాల కార్యక్రమాలను అమలు చేయాలని నిర్ణయించింది. రాష్ట్రంలోని 4.32 లక్షల సంఘాల కోసం ప్రత్యేక యాక్షన్ ప్లాన్ తయారుచేశారు.గ్రామీణ ప్రాంతాల్లో పేదరిక నిర్మూలన కోసం స్వయం సహాయక సంఘాలు ఏర్పాటు చేశారు. స్వయం సహాయక సంఘాల్లో 10-15 మంది మహిళలు ఉంటారు. సభ్యులు క్రమం తప్పకుండా సమావేశమై, పొదుపు చేస్తారు. పొదుపు చేసిన మొత్తాన్ని సభ్యులకు అవసరమైనప్పుడు రుణంగా ఇస్తారు. ఇవే కాకుండా బ్యాంకుల ద్వారా రుణాలు తీసుకుంటారు. గ్రామంలో సంఘాలు అన్ని కలిపి వీవో (గ్రామ సమాఖ్య) కింద పనిచేస్తాయి. మండల స్థాయిలో.. మండల సమాఖ్య ఉంటుంది. జిల్లా స్థాయిలో.. జిల్లా సమాఖ్య ఉంటుంది.ప్రస్తుతం ప్రభుత్వం మండల సమాఖ్యలకు బస్సులు అందజేస్తోంది. తొలుత 150 మండలాలకు అందివ్వనున్నారు. వీటి పనితీరు, ఆదాయం పరిశీలన తర్వాత అన్ని మండలాలకు విస్తరింపజేసే అవకాశం ఉంది. ప్రస్తుతం ఆర్టీసీలో ప్రైవేట్ బస్సులకు అద్దె చెల్లిస్తున్నారు. ఇప్పుడు మండల సమాఖ్యలకు ఇవ్వడం ద్వారా ఆ ఆదాయం మహిళలకు వెళ్లనుంది.



## రోడ్డుపై పారుతున్న మురికినీరు..!

**వేద న్యూస్, వరంగల్ టౌన్ :**

వరంగల్ అండర్ డ్రైనేజీ వ్యవస్థ అధ్వానంగా తయారవుతుంది. నిత్యం వేలాది వాహనాలు వెళ్లే వరంగల్ అండర్ బ్రిడ్జి సమీపంలో దుర్వాసనతో నీరు చేరి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పక్కనే ఉన్న డ్రైనేజీ క్లీన్ చేయకపోవడంతో అందులోని వాటర్ రోడ్డుపైకి వచ్చి దుర్వాసన వస్తుందని స్థానికులు వాపోతున్నారు. ఎన్నిసార్లు మొరపెట్టుకున్న అధికారులు మాత్రం పట్టించుకున్న పాపాన పోలేదని ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించాలని స్థానికులు వాహనదారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## వివాహితపై అసభ్యకరంగా ప్రవర్తించిన వ్యక్తికి జైలు శిక్ష, జరిమానా

**వేద న్యూస్, మడికొండ :**

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కాజీపేట పట్టణం, మడికొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని రాంపేట గ్రామానికి చెందిన వివాహితపై తేది 22.07.2017 నాడు సాయంత్రం 5 గంటలకు వివాహిత భర్త పొలం వద్దకు వెళ్ళినది గమనించి ఇదే గ్రామానికి చెందిన మీరాల రాజు అనే వ్యక్తి మహిళ తన ఇంటి వద్ద ఉండగా ఇంట్లోకి అక్రమంగా ప్రవేశించి వివాహితపై అసభ్యకరంగా ప్రవర్తించిన వ్యక్తికి హన్మకొండ మొదటి అదనపు నాయమూర్తి చింతాడ శ్రావణ స్వాతి ఒక్క సంవత్సరం జైలు శిక్ష, 6000రూపాయల జరిమానా విధించారని మడికొండ సీఐ పుల్యాల కిషన్ తెలిపారు. ఈ కేసుకు కోర్టు లైసన్ ఆఫీసర్ పరమేశ్వరి, మడికొండ ఎస్సై రాజ్ కుమార్, కోర్ట్ హెూంగార్డ్ సదానందం, మడికొండ పోలీస్ సిబ్బంది సహకరించారన్నారు.

## మార్చి 7న విద్యుత్ వినియోగదారుల లోకల్ కోర్ట్

**వేద న్యూస్, కమలాపూర్ :**

హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలోని విద్యుత్ శాఖ ఏఈ (అసిస్టెంట్ ఇంజనీర్) కార్యాలయం ఆవరణలో కమలాపూర్, ఉప్పల్, ఎల్కతుర్తి మూడు సెక్షన్ల పరిధిలో గల గ్రామాల విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారం కొరకు విద్యుత్ వినియోగదారుల లోకల్ కోర్ట్ ఏర్పాటు చేయనున్నట్లు టీజీ ఎన్పీడీసీఎల్ (తెలంగాణ నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్) విద్యుత్ వినియోగదారుల ఫోరం చైర్పర్సన్ వి వేణుగోపాల చారి ఓ ప్రకటనలో తెలిపారు. ఈ లోకల్ కోర్టులో విద్యుత్ వినియోగదారులకు సంబంధించిన విద్యుత్ పునరుద్ధరణ, కాలిపోయిన ట్రాన్స్ఫార్మర్లు మార్చడం, లోపాలు ఉన్నటువంటి మీటర్లను మార్చడం, నూతన సర్వీసుల మంజూరు, డిస్ట్రిబ్యూషన్ సిస్టం పెంపుదల, వోల్టేజ్ హెచ్చుతగ్గులు, అదనపులోడు క్రమబద్ధీకరణ, సర్వీస్ పేరు మార్పు, వాడకానికన్నా మొత్తంలో గల బిల్లులు కేటగిరి మార్పు, సర్వీసు రద్దు మొదలగు సమస్యల పరిష్కారం కొరకు విద్యుత్ వినియోగదారులు రాతపూర్వకంగా మార్చి 7వ తారీఖున జరిగే లోకల్ కోర్టులో ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం 1:00 గంటల వరకు తమ ఫిర్యాదులను అందించవచ్చునని, టీజీ ఎన్పీడీసీఎల్ విద్యుత్ వినియోగదారులు ఈ సదవకాశాన్ని వినియోగించుకొని తమ విద్యుత్ సమస్యలను పరిష్కరించుకోవాలని విద్యుత్ వినియోగదారుల ఫోరం చైర్పర్సన్ తో పాటు కే రమేష్ (మెంబర్ టెక్నికల్), చరణ్ దాస్ (మెంబర్ ఫైనాన్స్), ఎం రామారావు (ఇండిపెండెంట్ మెంబర్) కోరారు.



## నూతన సెలూన్ ప్రారంభం

**వేద న్యూస్, మిర్యాలగూడ ప్రతినిధి :**

మిర్యాలగూడ పట్టణంలో నాయి బ్రాహ్మణ గజవెల్లి నరేష్ నూతన ఎన్ఆర్ యూనిసెక్స్ హెయిర్ అండ్ బ్యూటీ సెలూన్ ను తెలంగాణ నాయి బ్రాహ్మణ రాష్ట్ర కార్యదర్శి ఆలగడప గిరిధర్ నాయి గురువారం మిర్యాలగూడ పట్టణ నాయి బ్రాహ్మణుల తో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ నాయి బ్రాహ్మణులంతా ఐక్యమత్యంతో కలిసిమెలిసి ఉండి సంఘం అభివృద్ధికి పాటుపడాలని కోరారు. సంఘం నిబంధనలను ప్రతి ఒక్క షాపు యాజమాన్లు పాటించాలని రేట్లు పట్టికలో సూచించిన విధంగానే రేట్లు ప్రతి ఒక్కరు తీసుకోవాలని, సంఘం అభివృద్ధికి ప్రతి ఒక్క నాయి బ్రాహ్మణుడు కృషి చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు రాయించు నరసింహ, కార్యదర్శి మేడిపల్లి సైదులు, కోశాధికారి రాచమల్ల వెంకన్న, మిర్యాలగూడ పట్టణ నాయి బ్రాహ్మణ సేవా సంఘం కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జానారెడ్డితో సీఎం రేవంత్ భేటీ..

**వేద న్యూస్, హైదరాబాద్ :**

సీఎం రేవంత్ రెడ్డి.. కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ మంత్రి జానారెడ్డి నివాసానికి వెళ్లారు. ఈ సందర్భంగా సుమారు అరగంటకు పైగా వీరి మధ్య పలు అంశాలపై చర్చ జరిగినట్లు తెలుస్తోంది. అయితే జానారెడ్డితో సీఎం రేవంత్ భేటీపై ప్రభుత్వ వర్గాలలో ఆసక్తికర చర్చ నడుస్తోంది. జానారెడ్డిని ప్రభుత్వ ముఖ్య సలహాదారుగా జానారెడ్డిని నియమిస్తారని ప్రచారం జరుగుతోంది. ప్రభుత్వం అడిగితే సలహాలు ఇస్తానని జానారెడ్డి బుధవారం మీడియాతో తెలిపారు. దీంతో వీరి భేటీపై అంతా ఆసక్తిగా చర్చించుకుంటున్నారు. జానారెడ్డి వ్యాఖ్యల వల్లే.. ముఖ్య సలహాదారు పదవి ఆఫర్ చేయడానికి సీఎం వెళ్లారంటూ చర్చించుకుంటున్నారు. త్వరలో కేబినెట్ విస్తరణ ఉంటుందనే ఊహాగానాలతో ఈ భేటీ ప్రాధాన్యతతలను సంతరించుకుంది.

# ఎస్సీ వర్గీకరణ ముసాయిదా బిల్లుకు తెలంగాణ కేబినెట్ ఆమోదం

**వేద న్యూస్, హైదరాబాద్ :**



ఎస్సీ వర్గీకరణ ముసాయిదా బిల్లుకు తెలంగాణ కేబినెట్ ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. న్యాయ నిపుణుల సలహాలు తీసుకుని ముసాయిదా బిల్లుకు తుది మెరుగులు దిద్దాలని, న్యాయపర చిక్కులు లేకుండా చూడాలని సూచించారు. కాగా, సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో కేబినేట్ భేటీ జరిగింది. కాగా, మాల, మాదిగ, దక్కలి.. ఇలా తెలంగాణలో 59 ఎస్సీ కులాలు ఉన్నాయి. ఆ జాబితాలోని కులాలకు ప్రభుత్వ విద్య, ఉద్యోగాల్లో కొంత శాతం వరకు రిజర్వేషన్ ఉంటుంది. తెలంగాణలో అది 15 శాతం ఉంది. అంటే వందలో 15 ఉద్యోగాలు ఈ కులాలకు చెందిన వారికే ఇస్తారు. అయితే, ఆ జాబితాలోని కులాల మధ్య కూడా అసమానతలు ఉన్నాయి. అందులో కొన్ని కులాలు ముందున్నాయి, మరి కొన్ని కులాలు వెనుకబడి ఉన్నాయని ఆయా కులాల వారు చెబుతూ వచ్చారు. దీనివల్ల ఎస్సీలకు మొత్తంగా ఇచ్చిన రిజర్వేషన్లను కొన్ని కులాలే ఉపయోగించుకుని ముందుకు వెళ్తున్నాయనీ, మిగతా వారు వెనుకబడే ఉంటున్నారనీ ఇతర కులాల వారు ఆరోపిస్తూ వస్తున్నారు. అందుకే ఎస్సీలకు ఇచ్చిన 15 శాతం రిజర్వేషన్‌ను తిరిగి, కులాల మధ్య విభజించి పంచాలనే డిమాండ్ వినిపించింది. ప్రధానంగా రిజర్వేషన్ ఫలితాలు మాలలు వారు ఎక్కువ అనుభవించారు కాబట్టి, ఎస్సీ కులాలను వర్గీకరణ జరపాలంటూ మాదిగలు పోరాడారు. మందకృష్ణ మాదిగ తెలుగునాట ఆ పోరాటంలో ముందు ఉండి అందరిని నడిపించారు. అయితే, మాలలు మాత్రం దీనిని వ్యతిరేకించారు.

## సిల్వర్ క్రౌన్ పాఠశాలలో ఘనంగా సైన్స్ ఫెయిర్

**వేద న్యూస్, వరంగల్ టౌన్ :**



వరంగల్ నగరం రంగశాయిపేట నాయుడు పంపు, తిమ్మాపూర్ క్రాస్ రోడ్‌లో గల సిల్వర్ క్రౌన్ హై స్కూల్ లో ప్రిన్సిపాల్ కూచన కవిత ఆధ్వర్యంలో గురువారం సైన్స్ ఫెయిర్ ఎక్స్పోను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మామునూరు ఎసిపి తిరుపతి హాజరై విద్యార్థులు తయారుచేసిన వివిధ సైన్స్ ఎగ్జిబిట్లను తిలకించి ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఎసిపి తిరుపతి మాట్లాడుతూ సైన్స్ లేనిది జీవితం లేదని, ఆధునిక ప్రపంచంలో మనిషి నెగ్గాలంటే సైన్స్ అవసరమని అన్నారు. ప్రిన్సిపాల్ కూచన కవిత మాట్లాడుతూ ప్రముఖ భౌతిక శాస్త్ర పరిశోధకుడు, నోబెల్ బహుమతి గ్రహీత, భారతరత్న చంద్రశేఖర్ వెంకట రామన్ తను కనుగొన్న రామన్ ఎఫెక్ట్ పరిశోధనా ఫలితాన్ని 1928 ఫిబ్రవరి 28న ధ్రువీకరించాడు. భారత ప్రభుత్వం 1987వ సంవత్సరము నుండి ఫిబ్రవరి 28న జాతీయ సైన్సు దినోత్సవాన్ని జరుపుతున్నదని తెలిపారు. సివి రామన్ తన మేధో శక్తితో ఎన్నో ప్రతిష్టాత్మక పరిశోధనలు చేసి భారతదేశ కీర్తిని అంతర్జాతీయ స్థాయిలో నిలిపాడు అని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థునీ విద్యార్థులకు జాతీయ సైన్స్ ఆవశ్యకతను తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ రామా శోభారాణి, డైరెక్టర్ వడ్డిచెర్ల ప్రసాద్ మరియు ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## పెద్ద గొల్లగా బింగి రమేష్ యాదవ్

**వేద న్యూస్, మరిపెడ :**



మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ నియోజకవర్గం మరిపెడ మండలం గుండెపూడి గ్రామం యాదవ్ సంఘం ఆధ్వర్యంలో పెద్దగోళ్లను ఎన్నుకోవడం జరిగింది. పెద్దగొల్ల గా బింగి రమేష్ యాదవ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పెదగొల్ల బింగి రమేష్ యాదవ్ మాట్లాడుతూ గ్రామంలో ఉన్న యాదవ్ కుటుంబాల ప్రజలు నన్ను ఎన్నుకున్నందుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. యాదవ్ కుటుంబాలకు ఎలాంటి ఆపద వచ్చినా ఆదుకుంటున్నాను అని హామీ ఇచ్చారు. యాదవ్‌లకు అన్నదండగా నిలుచుకుంటూ ఎల్లవేళలా వాళ్లకు సహకరిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. సారాకొల్ల గొల్లగా బింగి లింగమంతుల యాదవ్, కుల సర్పంచిగా గడ్డం వేంకన్న యాదవ్, ఉప సర్పంచ్ గా నాగినిబోయిన నరసయ్య యాదవ్, కార్యదర్శిగా నీలారపు వెంకటేశ్వర్లు యాదవ్, కోశాధికారిగా బింగి మహేష్ యాదవ్, సలహాదారులుగా బింగి లింగుస్వామి యాదవ్ , గడ్డం కుమారస్వామి యాదవ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు గా బింగి ఉపేందర్ యాదవ్, అడేపు విరన్న యాదవ్, బింగి ప్రవీణ్ యాదవ్, మారబోయిన రమేష్ యాదవ్,మారబోయిన నాగరాజు యాదవ్, బింగి ఉపేందర్ యాదవ్, బింగి రమేష్ యాదవ్, బింగి గంగయ్య యాదవ్, మారాబోయిన లింగయ్య యాదవ్, బొల్లం లింగయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## హామీలను వెంటనే అమలు చేయాలి

**వేద న్యూస్, మిర్యాలగూడ ప్రతినిధి :**



మిర్యాలగూడ మండలంలోని యాదగిరిపల్లి,తాళ్ల గడ్డ లో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బంటు వెంకటేశ్వర్లు, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బిల్లా కనకయ్య,రైతు సంఘంనాయకురాలు ఎర్రబోతు పద్మ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం గ్రామ శాఖ నుండి మండలం జిల్లా రాష్ట్ర మహాసభలు జరుగుతున్నాయన్నారు. రైతులందరూ ఈ సంఘంలో చేరి రైతు సమస్యలపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మీద ప్రజా పోరాటాలు చేయాలని పిల్పునిచ్చారు.

రైతులకు రెండు లక్షల రుణమాఫీ పూర్తి స్థాయిలో అమలు కాలేదు రైతు భరోసా కూడా అమలు కాలేదని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదిక పైన భేషరతుగా రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. వరి సాగు ఈసారి రైతులకు రబీ పంట ఆశాజనకంగా లేదని, రైతులను నష్టపోయే పరిస్థితి ఉందని, రైతులకు పంట బీమా సౌకర్యం ఉన్నట్లయితే కొంత రైతులకు కలసి వచ్చేదని వారన్నారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న రైతులు కట్ట మాధవ రెడ్డి, బంటు గురవయ్య, కాకాని పెద్దులు, కన్నెకంటి శ్రీనివాసు, కన్నెకంటి రామాచారి, గువ్వల వెంకటయ్య, గువ్వల మట్టయ్య, బంటుమట్టయ్య, సైదులు, వెంకటేష్,లింగస్వామి, బిక్కెన్,శ్రీనివాసులు ఇతరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగులకు గుడ్ న్యూస్..

**వేద న్యూస్, హైదరాబాద్ :**

**తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన క్యాబినెట్ సమావేశం జరిగింది. దాదాపు ఆరు గంటలపాటు సుదీర్ఘంగా సాగిన భేటీలో మంత్రిమండలి పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. ఎస్సీ వర్గీకరణ ముసాయిదా బిల్లుకు తెలంగాణ క్యాబినెట్ ఆమోదముద్ర వేసింది. ఫ్యూచర్ సిటీ బోర్డుకు సైతం మంత్రిమండలి ఆమోదం తెలిపింది. అలాగే నదీ జలాల అంశంపై ప్రత్యేక కమిటీ వేయాలని నిర్ణయించింది. ఉగాది నుంచి 'భూ భారతి' అమలు చేయాలని తీర్మానం చేసింది. ఈ సందర్భంగా రాష్ట్ర యువతకు మంత్రిమండలి శుభవార్త చెప్పింది. 10,950 విలేజ్ లెవెల్ ఆఫీసర్స్ పోస్టుల భర్తీకి ఆమోదం తెలిపింది. అలాగే కొత్త రెవెన్యూ డివిజన్లు, మండలాలకు 217 పోస్టులు, 10 జిల్లా కోర్టులకు 55 పోస్టుల మంజూరుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.**



## జాగ్రత్త మహిళా..!

గుంట నక్కలు ముసుగేసుకుని మన
చుట్టు తిరుగుతు మాయ మాటలు
చెప్పి నిన్ను మాయం చేస్తారు జాగ్రత్త మహిళా..!
మహిళ చిరునవ్వుల చాటున
కన్నీటిచుక్కలు ఎవరికి తెలుసు...!

బడికి వెళ్లే ఆడ పిల్లపై నీ వెయ్యి
కన్నులు వేసి ఉంచు మహిళా..!
రెప్పపాటు ఆదమరచినావో
డేగ లాగా తన్నుకొని పోతారు
జాగ్రత్త మహిళా..!
మహిళ చిరునవ్వుల చాటున
కన్నీటిచుక్కలు ఎవరికి తెలుసు...!

పొలం పనుల కోసం పొయ్యేటప్పుడు
బుడ్డదాన్ని వెంట తీసుకునిపో...
మరచి పోయినావో కామాంధుల
కాటుకు బలై పోతుంది జాగ్రత్త
మహిళా..!
మహిళ చిరునవ్వుల చాటున
కన్నీటిచుక్కలు ఎవరికి తెలుసు...!

కూలి నాలికి పొయ్యేటప్పుడు చీడ
పురుగుల బారిన పడకుండా
నిండు వస్త్రధారణతో వెళ్లు...
మరచి పోయినావో చుట్టు ముట్టి
చిత్రవధ చేస్తారు జాగ్రత్త మహిళా..!
మహిళ చిరునవ్వుల చాటున
కన్నీటి చుక్కలు ఎవరికి తెలుసు...!

అంతా నావాళ్ళే అని గుడ్డిగా నమ్మకు
మహిళా..!
నీ వెనక గోతులు తీసేది నీ వాళ్ళే అని
తెలుసుకో మహిళా..!
మహిళ చిరునవ్వుల చాటున
కన్నీటి చుక్కలు ఎవరికి తెలుసు...!

సమాజంలో ఉన్న కొంత మంది
గురించి మాత్రమే వారు మంచిగా
మారుతారు అని ఆశిస్తు...
తరలిపో తరలిపో..చీకటి నుంచి వెలుగుకు తరలిపో.. కుందేలువి కావు.. పులిలా మారిపో.. వెంటాడే ఒడిదుడుకుల మృగాలతో యుద్ధానికి తరలిపో..." ఓ మహిళా మీకివే మా వందనాలు. కంటిపాపలా కాపాడే 'స్త్రీమూర్తి'కి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు 2025

**- మంజుల పత్తిపాటి**
**కవయిత్రి, మాజీ ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్**

Edited, Printed, Published and Owned by Lingabatthini Krishna Printed at Bhavani Enterprises, H.No 16-6-198/B, Perukawada, Warangal, 506002, Telangana State. Published at H.No. 17-3-180, Near Rama Swamy Temple, Warangal Dist, 506002 Telangana State. Editor : Lingabatthini Krishna, Phone : 9701923260. e-Mail : vedhanews22@gmail.com. RNI No : TELTEL/2022/83073